# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 269 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | గురువారం 29 జనవరి 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 269 29-01-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-





- మిగతా 2లో..

ఫిబ్రవరి 11 నుంచి మార్చి 12 వరకు

## ఏపీ బడ్జెట్ సమావేశాలు



### వికసిత్ భారత్‌కు 2026

## పునాది సంవత్సరం

### రాష్ట్రపతి ముర్ము

**పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం**

**ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల**

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఢిల్లీలోని పార్లమెంట్?లో లోక్?సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల? 29న (గురువారం) ఆర్థిక సర్వేను, ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర బడ్జెట్?ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. గడిచిన ఏడాది వేగవంతమైన ప్రగతి, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలిచిపోయిందన్నారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో 2026వ సంవత్సరం ఒక కీలకమైన పునాది సంవత్సరంగా నిలుస్తుందని ఆమె అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో భారత్ అన్ని ప్రధాన రంగాలలో తన పునాదులను పటిష్ఠం చేసుకుందని, భవిష్యత్ వృద్ధికి బలమైన మార్గాన్ని నిర్మించుకుందని పేర్కొన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన

- తరువాయి 2లో..



## విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి

బారామతిలో కూలిన ప్రైవేట్ జెట్ - మరో నలుగురూ మరణం

నేడు విద్యా ప్రతిష్టాన్‌లో అజిత్ పవార్ అంత్యక్రియలు

ప్రధాని మోదీ, మంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి

అజిత్‌పవార్ మృతికి లోక్‌సభ, కేబినెట్ సంతాపం

- మిగతా 3 లో..

### భూ కేటాయింపులే..

## ప్రధానం..

- విద్యుత్ ప్రాజెక్టులకు 5975.64 ఎకరాలు
- మంత్రి మండలి నిర్ణయం
- ఎలక్ట్రిసిటీ డ్యూటీ పెంచేందుకు బిల్లు

అమరావతి జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)


భూ కేటాయింపులే ప్రధానంగా రాష్ట్ర మంత్రిమండలి సమావేశం బుధవారం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ విద్యుత్ ప్రాజెక్టులకు 5975.64 ఎకరాలు కేటాయించారు. సోలార్, కాంప్రెస్డ్ బయోగ్యాస్(సిబిజి) ప్లాంట్లకు లీజు పద్ధతిలో ఈ కేటాయింపులు చేసినట్లు అధికారికంగా తెలిపారు. మంత్రి మండలి సమావేశ అజెండాలో మొత్తం 32 అంశాలు ఉండగా, వాటిలో 24 అంశాటు భూ కేటాయింపులకు సంబంధించినవే కావడం గమనార్హం, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాచార, పౌరసంబంధాల శాఖమంత్రి కొలుసు పార్థసారథి ఆ శాఖ డైరెక్టర్ విశ్వనాథన్‌తో కలిసి విలేకరులకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ(సవరణ) బిల్లు-2025ను రాష్ట్రశాసనసభలో ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఎపి ఎలక్ట్రిసిటీ డ్యూటీ(సవరణ) ఆర్డినెన్స్-2025 స్థానంలోకి ఇది వస్తుందన్నారు. గతంలో 6పైసలుగా ఉన్న సుంకాన్ని వైసిపి ప్రభుత్వం రూపాయికి పెంచింది. దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించడంతో పెంచిన సుంకం వసూలు చేసే అంశంపై హైకోర్టులో వివాదం నడుస్తోంది.

- తరువాయి 2లో..



## ఉద్యాన ఉత్పత్తుల రవాణాకు రైల్ కనెక్టివిటీ

- ఏపీ పోర్టులతో పొరుగు రాష్ట్రాల హింటర్ ల్యాండ్ లింక్
- 2027 నాటి కల్లా 73 అమృత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి
- పుష్కరాల నాటికి రాజమండ్రి, విజయవాడ స్టేషన్ల ఆధునీకరణ పూర్తి
- రైల్వే ప్రాజెక్టుల విషయంలో ఏపీ బెంచ్ మార్క్ కావాలి
- రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు




అమరావతి జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీలో లాజిస్టిక్స్ వ్యవస్థను ప్రపంచ స్థాయికి చేర్చడమే లక్ష్యంగా పని చేస్తున్నామని... రైల్వే ప్రాజెక్టుల విషయంలో ఏపీ బెంచ్ మార్క్?గా నిలిపేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైల్వే శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న 225 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులను దేశంలోని వివిధ మార్కెట్లకు రవాణా చేసేలా ఏపీలో రైల్వే కనెక్టివిటీ పెరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం

- తరువాయి 2లో..

### మంత్రులు అమిత్‌షా, అశ్వినితో

## పవన్ భేటీ...

### ఉప్పాడ సముద్ర రక్షణ గోడ ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ :** ఉప్పాడ సముద్ర రక్షణ గోడకు సంబంధించిన ప్రతిపాదనను జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీకి సమర్పించడానికి అవకాశం కల్పించినందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి రాష్ట్ర ఉప

- తరువాయి 2లో..



### చిన్నారులను సోషల్ మీడియాకు

## దూరంగా ఉంచాలి..

### విధి విధానాలపై లోకేశ్ చర్చ

- సింగపూర్, ఆస్ట్రేలియా, మలేసియా, ఫ్రాన్స్?లోని విధానాలను అధ్యయనం చేయాలన్న లోకేశ్
- సుప్రీంకోర్టు గైడ్ లైన్స్?ను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలన్న మంత్రి
- ఫేక్ న్యూస్, కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు కట్టడి చేయాలన్న మంత్రి

అమరావతి జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నిర్ణీత వయసుకు లోబడిన మైనర్లను సోషల్ మీడియాకు దూరంగా ఉంచే విషయమై విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సోషల్ మీడియా జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడంపై సచివాలయంలో ఏర్పాటుచేసిన మంత్రుల బృందం సమావేశానికి మంత్రి లోకేశ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, చిన్నారులపై సోషల్ మీడియా నిషేధం విధించే అంశంపై సింగపూర్, ఆస్ట్రేలియా, మలేషియా, ఫ్రాన్స్?లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు గైడ్ లైన్స్?ను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలని అన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, మలేషియాలో మై డిజిటల్ ఐడీ, పాస్ పోర్టు వివరాలతో ఈ-కేవైసీ అనుసంధానం ద్వారా 16సంవత్సరాల పైబడిన వారికి మాత్రమే సోషల్ మీడియా యాక్సెస్ ఉందని వెల్లడించారు. చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్న విషయమై మంత్రుల బృంద సమావేశంలో

2 లో..



ఏపీలో పింఛనుదారులకు గుడ్ న్యూస్..

### ఒక రోజు ముందే..

## పెన్షన్ల పంపిణీ


ఫిబ్రవరి నెల పింఛన్లు ఒక రోజు ముందుగానే పంపిణీ

ఈ నెల? 31వ తేదీనే లబ్ధిదారులకు నగదు అందజేత

ఫిబ్రవరి 1న బడ్జెట్, ఆదివారం కావడంతో ప్రభుత్వ నిర్ణయం

ఈ నెల? 30నే సచివాలయాలకు నగదు విడుదల చేయ?నున్న అధికారులు

అమరావతి జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




ఏపీలోని పింఛనుదారులకు కూటమి ప్రభుత్వం తీపి క?బురు చెప్పింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతినెలా అందించే పింఛన్లను ఈసారి ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన పింఛను డబ్బులను ఈ నెల? 31వ తేదీనే లబ్ధిదారులకు అందజేయనుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అవసరమైన నగదును ఈ నెల? 30 నాటికే సచివాలయాలకు పంపించేందుకు చర్యలు చేపట్టారు. సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేస్తారు. అయితే, ఈసారి ఫిబ్రవరి 1న రాష్ట్ర వార్షిక బడ్జెట్?ను శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు ఆదివారం కూడా వచ్చింది. ఈ కారణాల వల్ల సచివాలయ ఉద్యోగులతో పింఛన్ల పంపిణీ చేయించడం ఇబ్బంది అవుతుందని భావించిన ప్రభుత్వం, ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు

- తరువాయి 2లో..

### నెయ్యిలో జంతువుల

## కొవ్వు కలవలేదు..

### టిటిడి లడ్డూపై సీబీఐ సంచలన రిపోర్ట్

అమరావతి జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తిరుమల లడ్డూ తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ స్పష్టం చేసింది. గుజరాత్?లోని నేషనల్? డెయిరీ డవలప్?మెంట్? బోర్డు ద్వారా నెయ్యి శాంపిల్స్?ను సీబీఐ మరోసారి పరీక్షించి ఈ సంచలన రిపోర్ట్ ను ప్రకటించింది. దీంతో చంద్రబాబు, పవన్?లు తిరుమల లడ్డుపై చేసిన ఆరోపణలు అబద్దాలని తేలాయి.



## క్షేత్రస్థాయిలో కార్యకర్తలకే ప్రాధాన్యం

### వైసిపి అధినేత వైఎస్ జగన్

అమరావతి జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జగన్ 2.0లో కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, వైసిపి ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం మధ్య తేడాను ప్రజలకు వివరించాలని మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్? జగన్? తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ

- తరువాయి 2లో..



# గంజాయి, డ్రగ్స్ నిర్మూలన పట్ల 70 శాతం ప్రజలు సంతృప్తిగా ఉన్నారు: నారా లోకేశ్

- పూర్తిగా అరికట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి
- ఎన్జీవోల ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని సూచన
- కేజీ నుంచి పీజీ వరకు డ్రగ్-ఫ్రీ ఏపీ కరిక్యులమ్ అమలుకు చర్యలు తీసుకోవాలని సూచన
- గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణపై మంత్రుల ఉపసంఘం సమావేశంలో మంత్రి లోకేశ్




అమరావతి జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు పట్ల 70 శాతం ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, మిగిలిన 30 శాతం మంది కూడా సంతృప్తి చెందేలా దృష్టి సారించాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ముప్పును అరికట్టేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, ప్రణాళికలపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చేపట్టిన కఠిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పూర్తిస్థాయిలో అరికట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్జీవోల ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని, డ్రగ్స్?పై విద్యార్థుల్లో అవగాహన కలిగించేలా కేజీ నుంచి పీజీ వరకు డ్రగ్-ఫ్రీ ఏపీ కరిక్యులమ్ అమలుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈగల్ యాప్?ను లీప్ యాప్?కు అనుసంధానించాలని మంత్రి ఆదేశించారు.

**గంజాయి సాగును పూర్తిగా అరికట్టాం**

గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఈగల్(ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్?ఫోర్స్?మెంట్) ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా అరికట్టినట్లు తెలిపారు. జీరో గంజాయి సాగు రాష్ట్రంగా ఏపీ మారింది. ఎన్ కార్డ్(చీజఉ=ఐ-నార్కో కోఆర్డినేషన్ సెంటర్) ప్రణాళికతో పూర్తిగా అనసంధానించామని అన్నారు. ప్రణాళికాబద్ధంగా గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణ నెట్ వర్క్?లను ధ్వంసం చేసినట్లు అధికారులు వివరించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ చర్యల్లో ఇతర రాష్ట్రాలకు ఏపీ నమూనాగా నిలిచిందని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 1,721 ఎన్డీపీఎస్(నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్) కేసులు నమోదు చేసి, 4,421 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. 40 వేల ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడంతో పాటు 35,400 అవగాహనా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, ప్రజల్లో గంజాయి, డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్?తో పాటు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 11 నుంచి మార్చి 12 వరకు

# ఏపీ బడ్జెట్ సమావేశాలు

**11న ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్ అబ్దుల్ నజీర్**

**గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై 13న ప్రసంగించనున్న సీఎం చంద్రబాబు**

అమరావతి జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




ఏపీ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 12 వరకు శాసనసభ బడ్జెట్ సమావేశాలు సుదీర్ఘంగా జరగనున్నాయి. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్?ను ఫిబ్రవరి 14న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించనున్నారు. సమావేశాల తొలి రోజైన ఫిబ్రవరి 11న గవర్నర్ జస్టిస్ అబ్దుల్? నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అనంతరం గవర్నర్? ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ప్రారంభమవుతుంది. అదే రోజు స్పీకర్ అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో బీఏసీ సమావేశం జరుగుతుంది. ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ తీర్మానంపై ప్రసంగించనున్నారు. ఈసారి సమావేశాల్లో కేవలం బడ్జెట్?కే పరిమితం కాకుండా పలు కీలక బిల్లులను కూడా ఆమోదించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు అనుగుణంగా అన్ని శాఖల ఉన్నతాధికారులను ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తం చేసినట్లు సమాచారం.

# వికసిత్ భారత్‌కు 2026 పునాది సంవత్సరం

'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు. శ్రీ గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్, బిర్సా ముండా, సర్దార్ వల్లభ్?భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ప్రస్తావించారు. దేశం తన పూర్వీకుల సేవలను గౌరవించుకున్నప్పుడు, యువతరంలో స్ఫూర్తి రగులుతుందని, అది అభివృద్ధి చెందిన భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని రాష్ట్రపతి తెలిపారు. కాగా, సమావేశాలకు ముందు మంగళవారం రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఓట్ల దొంగతనం ఆరోపణలు, ఓటర్ల జాబితా సవరణ, ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం వంటి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామని కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో తెలిపింది.

**ఉభయ సభలు రేపటికి వాయిదా**

న్యూఢిల్లీ : నేడు బడ్జెట్? సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశం ప్రారంభంలో సంప్రదాయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ ప్రసంగంలో ఆమె విబిజిరామ్? జి చట్టంపై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, అభివృద్ధి కోసం విబిజిరామ్? జి 2025 చట్టాన్ని తెచ్చినట్లు ముర్ము అన్నారు. ముర్ము ప్రసంగంపై ప్రతిపక్ష ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు. విబిజిరామ్?జి చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్? చేస్తూ నిరసన తెలిపారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఉభయసభలూ రేపటికి వాయిదాపడ్డాయి.

**భూ కేటాయింపులే .. ప్రధానం..**

ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్ట సవరణ చేస్తున్నామని, దీనివల్ల ఇప్పటికే వసూలు చేసినవాటికి చట్టబద్ధత రావడమే కాకుండా భవిష్యత్తులో గందరగోళం ఉండదని మంత్రి పార్థసారధి చెప్పారు. రాష్ట్రంలో వివిధ దశల్లో ఉన్న 2.61లక్షల ఇళ్లను జూన్? నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించేందుకు అవసరమైన రూ.4, 451కోట్లను హడ్కో నుంచి టిడ్కో రుణం పొందేందుకు ప్రభుత్వ హామీ కల్పించిందన్నారు. పిఎంఏవై-1 కింద ఇళ్లు, స్థలాలు కావాలని 10 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 7.50లక్షల వరకూ అర్హులుగా ఉండొచ్చని మంత్రిమండలి అభిప్రాయ పడినట్లు చెప్పారు. 2029 నాటికి రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలందరికీ శాశ్వత గృహాలు, ఇళ్ల స్థలాలు సమకూర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో పెన్షన్? పొందుతున్న తల్లిదండ్రులు ఇద్దరూ మరణిస్తే మైనర్?పిల్లలకు పెన్షన్? అందించేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన 71.63లక్షల క్యూబిక్? మీటర్ల రాయికోసం 902 కొండను తవ్వేందుకు మెఘా కంపెనీకి అనుమతి ఇచ్చామన్నారు. ఎపి పవర్? ఫైనాన్స్? కార్పొరేషన్? లిమిటేడ్? హడ్కో నుంచి రూ.900కోట్ల ప్రత్యేక గడువు రుణం పొందేందుకు ప్రభుత్వ హామీ ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

**అథ్లెట్? జ్యోతికి ప్రోత్సాహం**

అథ్లెట్?, అర్జున అవార్డు గ్రహీత యార్రాజీ జ్యోతి డిగ్రీ పూర్తిచేసిన తర్వాత అర్హతను బట్టి ప్రభుత్వంలో గ్రూప్?-1హోదాలో ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. విశాఖపట్నంలో 500 చదరపు గజాల నివాస స్థలం కేటాయించడంతో పాటు రూ.85లక్షల నగదు ప్రోత్సాహకం, విదేశీ శిక్షణ, ఆహారం, ఇతర అవసరాల కోసం రూ.43 లక్షల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించామన్నారు.

**విద్యుత్? ప్రాజెక్టులకు భూ కేటాయింపులు ఇలా...**

విద్యుత్ ప్రాజెక్టుల కోసం 5975.64 ఎకరాలను 33 ఏళ్లపాటు ప్రభుత్వ, ప్రైవేట్? భూములను రిలయన్స్? కంపెనీకి, ఎపి సోలార్? పవర్? కార్పొరేషన్?కు అప్పగించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారధి చెప్పారు. రిలయన్స్? కంపెనీ రాష్ట్రంలో 500 కంప్రెసడ్? బయోగ్యాస్?(సిబిజి) ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు రాష్ట్రప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందని మంత్రి పార్థసారధి చెప్పారు. రోజుకు ఒక టన్ను సామర్థ్యం ప్లాంట్లకు న్యాపియర్? గ్రాస్? పెంచేందుకు 40 ఎకరాలు భూమి అవసరమని తెలిపారు. రిలయన్స్? కంపెనీ ప్రకాశం జిల్లాలో ఇప్పటికే స్థాపించిన ప్రాజెక్టుల కోసం కొనకమెట్లలో 1069.15 ఎకరాల ప్రభుత్వ భూమి, పిసిపల్లి మండలం పెద్దైర్లపాడులో 475.57 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏడాదికి రూ.15వేల చొప్పున 30 ఏళ్లు లీజు పద్ధతిలో కేటాయించేందుకు ఆమోదం. నెడ్‌కాప్ ద్వారా ఈ భూ బదలాయింపు జరుగుతుంది. సోలార్? ప్రాజెక్టుల కోసం అనంతపురం జిల్లా తాడిపత్రి మండలంలోని తలారిచెరువు, అలూరు గ్రామాల్లో 2648.08 ఎకరాల ప్రభుత్వ భూమిని 33 ఏళ్లపాటు లీజు ప్రాతిపదికన ఎపి సోలార్?పవర్? కార్పొరేషన్? ప్రైవేట్? లిమిటేడ్?కు కేటాయించేందుకు ఆమోదించినట్లు చెప్పారు. 100 మెగావాట్ల అల్ట్రామెగా సోలార్? పవర్? ప్రాజెక్టుల కోసం అన్నమయ్య జిల్లాలోని తుమ్మికుంట, వేలిగల్లు గ్రామాల్లో 1240.57 ఎకరాలు, నంద్యాల జిల్లా గాడివేములా మండలం గాని గ్రామంలో 542.27ఎకరాల ప్రభుత్వ భూమిని లీజుకు అప్పగించేందుకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.

**పోర్టులకు భూ కేటాయింపులు**

నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్ట్? దక్షిణభాగంలో కంటైనర్ కాంప్లెక్స్, రైలు రోడ్డు కనెక్టివిటీ కోసం కొన్ని ద్వీపాలు అవసరమయ్యాయని, తెలిపారు. అటవీ భూమిని వాడుకున్నందుకు బదులుగా, జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఉన్న 'గయాలు' లేదా 'కొండపోరంబోకు' భూములను అటవీశాఖకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. రాపూరు మండలంలోని పంగిలిలో 216 ఎకరాలు, వరికుంటపాడులో 230 ఎకరాలు, కొండపురం మండలం తురుపు యొల్లబల్లి గ్రామంలోని 468.06 ఎకరాలు, సీతారామపురం మండలం దేవరాజు-సురయపల్లి గ్రామంలోని వివిధ సర్వే నెంబర్లలోని 55.82 ఎకరాలు, ఉదయగిరి మండలంలోని ఎల్?పిఎంలో 87.97 ఎకరాలను అటవీశాఖకు బదిలీ చేశారు. రామాయపట్నం పోర్ట్? ఇండిస్టియల్? హబ్? కోసం గూడ్లూరు మండలం రావురు, చెవురు గ్రామాల్లో 95.67 ఎకరాలను ఎపి మారిటైమ్? బోర్డుకు మార్కెట్? విలువ ప్రకారం కేటాయించేందుకు నిర్ణయం.

**రాజకీయ పార్టీ కార్యాలయాలకు గరిష్టంగా 50 సెంట్లు**

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో జాతీయ, రాజకీయ పార్టీలు, లేదా గుర్తింపు పొందిన రాష్ట్ర రాజకీయ పార్టీలకు సొంత భూమి, భవనం లేకపోతే ప్రభుత్వ భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించేందుకు 2017 డిసెంబర్? 8వ తేదిన విడుదల చేసిన జివో 575ను సవరించారు. సవరణ ప్రకారం గతంలో గరిష్టంగా ఉన్న 0.30 ఎకరాలకు బదులుగా 0.50 ఎకరాలకు కేటాయించేందుకు అనుమతి. ఏడాదికి రూ.1000ల చొప్పున లీజుకుకు ఇచ్చేందుకు నిర్ణయం.

**ఇతర భూ కేటాయింపులు**

. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం వలసపల్లి గ్రామంలో 6.09 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యూఢిల్లీలోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్?, కేంద్రీయ విద్యాలయ స్కూల్?ను సివిల్? సెక్టార్?లో ఏర్పాటు చేసేందుకు ఉచితంగా భూ కేటాయింపు. .కర్నూల్? జిల్లా యెమ్మిగనూర్? మండలం బనవాసి గ్రామంలో 77.37 ఎకరాల ప్రభుత్వ భూమిని మెగా టెక్స్?టైల్? పార్క్? ఏర్పాటు చేసేందుకు ఎపిఐఐసికి ఉచితంగా కేటాయింపు. .అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల, నందకోట గ్రామంలో 12.59 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్యూజ్?మెంట్? థీమ్? పార్క్?తో కూడిన ఫైవ్?స్టార్? రిసార్ట్?, కన్వెన్షన్? సెంటర్? అభివృద్ధి కోసం ఎపి పర్యాటక సంస్థకు బదిలీ చేసేందుకు ఆమోదం. .గుంటూరులోని శిల్పారామానికి చెందిన 1.47 ఎకరాల భూమిని రఘురామ్? హ్యూమ్? పైప్స్? ప్రైవేట్? లిమిటేడ్?కు అప్పగించేందుకు నిర్ణయం. .చిత్తూరు జిల్లా పలమనేరులోని లైవ్?స్టాక్? రీసెర్చ్? స్టేషన్?కు చెందిన 33 ఎకరాల భూమిని శ్రీ వెంకటేశ్వర వెటరినరీ యూనివర్సిటీ నుంచి పలమనేరు అగ్రికల్చర్? మార్కెట్? కమిటీకి బదిలీ చేసేందుకు నిర్ణయం. అగ్రికల్చర్? మార్కెట్? కమిటీని స్థాపించేందుకు పరిహారం మొత్తం చెల్లించాలని నిర్ణయం. .ద్వారక తిరుమలలో 2 ఎకరాల భూమిని సాయిబాబా ఆలయ అభివృద్ధికోసం కోచర్లకోట లలితమ్మ రూ.60లక్షలకు కేటాయింపు. .విశాఖపట్నంలో యెండాడ గ్రామంలో 9.04 ఎకరాల ప్రభుత్వ భూమిని హైదరాబాద్?లోని ఆసియన్? ఇన్?స్టిట్యూట్? ఆఫ్? గ్యాస్ట్రో ఎంటరాలజీ(ఎఐజి) ఆస్పత్రి చైర్మన్?కు మార్కెట్? విలువ లేదా ఎకరానికి రూ.5కోట్లకు సాధారణ షరతులకు లోబడి కేటాయింపు.

# ఉద్యాన ఉత్పత్తుల రవాణాకు రైల్ కనెక్టివిటీ

చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బుధవారం రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పొరుగు రాష్ట్రాల్లోని హింటర్ ల్యాండ్ ను ఏపీ పోర్టులు అన్నింటితో అనుసంధానించేలా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. తెలంగాణా, ఛత్తీస్?ఘడ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి ఏపీ పోర్టులకు రైల్ రవాణాకు నెలకొన్న అవకాశాలనూ చర్చించారు. రాష్ట్రంలో ప్రతీ 50 కిలోమీటర్లకు ఒక పోర్టు, ఫిషింగ్ హార్బర్లు వస్తున్నాయని... మూలపేట, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులతో ప్రధాన లైన్లను త్వరితగతిన కనెక్టు చేయాలని సీఎం అన్నారు. తిరుపతి-రేణిగుంట ప్రాంతం కూడా పారిశ్రామిక హబ్?గా తయారవుతోందని, దీనిని కూడా ప్రధాన రైల్వే మార్గాలతో అనుసంధానిస్తే పారిశ్రామిక ఉత్పత్తులను వేగంగా, తక్కువ వ్యయానికే రవాణా చేసేందుకు వీలుంటుందని చెప్పారు. ఇచ్ఛాపురం-తడ మధ్య 4 వరుసల రైల్వే లైన్లు నిర్మించేందుకు కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వచ్చే 3 ఏళ్లలో ఇది కార్యరూపం దాల్చేలా డీపీఆర్ తయారు చేయాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మార్గంలో ఎక్కడ 2 లైన్లు, ఎక్కడ 3 లైన్లు ఉన్నాయనే దానిపై అధ్యయనం చేసి 4 వరుసల లైన్ నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఇందుకు అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైల్వే ప్రాజెక్టుల పర్యవేక్షణ, భూసేకరణ... తదితర ప్రక్రియలకు రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల వారీగా డిప్యూటీ తహసిల్దార్లను నియమించాలని రాష్ట్ర ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. దేశంలో జాతీయ రహదారుల నిర్మాణం ఎంత వేగంగా సాగుతుందో, అంతే వేగం రైల్వే లైన్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. ఏపీని యూనిట్?గా తీసుకుని రైల్వే ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అమృత్ పథకం కింద ఎంపికైన రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్లను 2027 కల్లా అభివృద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**రాయలసీమ-కోస్తాంధ్ర మధ్య కనెక్టివిటీ పెంచండి**

రాయలసీమ - కోస్తాంధ్ర మధ్య కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విశాఖ, విజయవాడ, గుంతకల్, గుంటూరు, రేణిగుంట తదితర రైల్వే జంక్షన్లలో రద్దీ తగ్గించే అంశంపైనా పరిష్కారాన్ని చూపాలని అధికారులకు సీఎం నిర్దేశించారు. రాజధాని అమరావతిని కలుపుతూ ఎర్రుపాలెం-నంబూర్ కొత్త రైల్వే లైన్ నిర్మాణ ప్రతిపాదనను త్వరగా పట్టాలెక్కించాలని రైల్వే అధికారులకు సూచించారు. బెంగళూరు, హైదరాబాద్, చెన్నయ్ సహా అన్ని ప్రధాన నగరాలను అమరావతి కోర్ కేపిటల్?తో కలిపేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. కడప-బెంగుళూరు కొత్త బ్రాడ్ గేజ్ లైన్ పైనా వేగంగా చర్యలు చేపట్టాలన్నారు. విజయవాడ, గుంటూరులలో ప్రస్తుతం ఉన్న టెర్మినళ్లను విస్తరించాలని, అమరావతి, గన్నవరం టెర్మినళ్లను నూతనంగా నిర్మించే ప్రతిపాదనల్ని త్వరితగతిన కార్యరూపంలోకి తేవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల నాటికి రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్?ను పూర్తిగా ఆధునీకరించాలని అధికారులకు సీఎం సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా రైల్వే శాఖ ఇప్పటి నుంచే సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. రద్దీని దృష్టిలో పెట్టుకుని అదనంగా 1,012 ప్రత్యేక రైల్ సర్వీసులను నడిపేందుకు, 2,370 రైల్వే కోచ్?లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు రైల్వే అధికారులు వివరించారు. విజయవాడ రైల్వే స్టేషన్?ను పీపీపీ విధానంలో చేపడుతున్నామని రైల్వేశాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2028లో జరిగే కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 808 వరకూ ఉన్న రైల్వే క్రాసింగ్స్?కు పరిష్కారం చూపేలా... రైల్వే లెవల్ క్రాసింగ్స్ ఇబ్బందులు లేకుండా ఆర్వోబీ, ఆర్?యూబీల నిర్మాణం చేపట్టాలని సీఎం చెప్పారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ 2029 మార్చి కల్లా పూర్తి చేయాలన్నారు.

**నిర్మాణ దశలో రూ.34,310 కోట్ల విలువైన ప్రాజెక్టులు**

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల నుంచి వివిధ ప్రాంతాలకు రైల్ కనెక్టివిటీ పెంచడంపైనా, విజయవాడ బైపాస్, భద్రాచలం రోడ్-కొవ్వూరు సహా రాష్ట్రంలో వివిధ కొత్త రైల్వే మార్గాలపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. హైదరాబాద్-చెన్నయ్, చెన్నయ్-బెంగళూర్, హైదరాబాద్-బెంగళూరు లైన్లను హై స్పీడ్ రైల్వే కారిడార్లుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెంగళూరు నుంచి చిత్తూరు, తిరుపతి మీదుగా అమరావతికి హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు వచ్చేలా చూడాలన్నారు. హైస్పీడ్ రైల్ కారిడార్ కోసం సర్వేలు చేపట్టామని... 864 కిలోమీటర్ల పొడవున చేపట్టే ఈ కారిడార్ కోసం రూ.1,90,907 కోట్ల మేర వ్యయం అవుతుందని ముఖ్యమంత్రికి అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఏపీలో 2,318 కిలోమీటర్ల పొడవున రూ.34,310 కోట్ల విలువైన మొత్తం 39 కొత్త రైల్వే లైన్ల ప్రాజెక్టులు చేపట్టామని ముఖ్యమంత్రికి రైల్వే అధికారులు వివరించారు. ఈ ఏడాది 201 కిలోమీటర్ల రైల్వే లైన్? నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రైల్వే రూట్ డెన్సిటీ పరంగా రాష్ట్రంలో ప్రతీ వెయ్యి చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికి ఏపీలో 24.82 కిలోమీటర్ల మేర మాత్రమే రైల్వే లైన్లు ఉన్నాయని, తమిళనాడుతో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. రాయలసీమను కోస్తా జిల్లాలతో అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని సూచించారు. ఈ సమీక్షకు దక్షిణ మధ్య రైల్వే, తూర్పు కోస్తా రైల్వే, దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ల జనరల్ మేనేజర్లు, రాష్ట్ర రవాణా, ఆర్థిక, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మంత్రులు అమిత్‌షా, అశ్వినితో పవన్ భేటీ...

ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. బుధవారం నాడిక్కడ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో పవన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని నెలకొన్న రాజకీయ అంశాలపై చర్చించినట్లు తెలిసింది. మా మధ్య అర్థవంతమైన చర్చ జరిగిందని, రాష్ట్రంలోని సమస్యలు, ప్రజలకు, పరిపాలనకు సంబంధించిన అనేక ఇతర ముఖ్యమైన విషయాలపై తాము సమగ్రంగా చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు

**పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయండి**

పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రైల్వేశాఖ మంత్రి అశ్విని శ్రీవైష్ణవ్‌ను కోరారు.ఆయనతో సమావేశమై నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను పవన్? చర్చించారు. రోడ్డు ఓవర్? బ్రిడ్జి నిర్మాణంతోపాటు పలు అంశాలపై ఇరువురు చర్చించారు. సేతు బంధన్? పథకం కింద మంజూరు చేసిన రోడ్డు ఓవర్? బ్రిడ్జిని పిఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇది 2030 జాతీయ రైల్? ప్రణాళికకు అనుగుణంగా లెవల్? క్రాసింగులు తొలగించేందుకు, ట్రాఫిక్? నియంత్రణకు సహకరిస్తుందని తెలిపారు.

పిఠాపురం ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణం అయినందున రైల్వే స్టేషన్?ను అమృత్? స్కీం కింద మోడల్? రైల్వే స్టేషన్? గా అభివృద్ధి చేయాలని కోరారు. వీటితోపాటు రాష్ట్రంలో పెండింగ్? లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టుల గురించి చర్చించారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్? సానుకూలంగా స్పందించినట్లు పవన్? కల్యాణ్? తెలిపారు.

# చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి..

ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎంత వయోపరిమితి విధించాలనే విషయమై వివిధ దేశాల్లో చట్టాలను పరిశీలించాల్సిందిగా మంత్రుల బృందం అధికారులకు సూచించింది. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ పోస్టు చేసే వారితో పాటు కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే హెబిచ్యువల్ అఫెండర్స్?ను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. దీనిపై చర్చించేందుకు గూగుల్, మెటా, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ కంప్లయన్స్ ఆఫీసర్లను కూడా వచ్చే జీవోఎం సమావేశానికి రప్పించాలని సూచించారు. సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై చర్యలు తీసుకునేందుకు సెక్షన్-46 ఐటీ యాక్ట్ ప్రకారం రాష్ట్రస్థాయి అడ్జుడికేటింగ్ ఆఫీసర్ నియామకంపై నోటిఫికేషన్ విడుదల చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్రప్రభుత్వ అధీనంలోని సహయోగ్ పోర్టల్ ద్వారా కొన్ని కేసుల విషయంలో చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంప్యూటర్ రిలెటెడ్ ఎఫెండర్స్, సైబర్ లా ఎఫెండర్స్ కట్టడి, సైబర్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, హోంమంత్రి వంగలపూడి అనిత, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, ఆకే రవికృష్ణ (ఐజీ, ఈగల్, ఇన్ చార్జ్, సైబర్ క్రైమ్), పి.కిరణ్ కుమార్ (జాయింట్ డైరెక్టర్, ఐ అండ్ పీఆర్), పి.జయరావు, చీఫ్ జనరల్ మేనేజర్ (సోషల్ మీడియా ఢ డిజిటల్ మీడియా, డిజిటల్ కార్పోరేషన్), ఒ.మధుసూదన (చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, ఐ ఢపీఆర్), ప్రాసిక్యూషన్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**<u>ఏపీలో పింఛనుదారులకు గుడ్ న్యూస్..</u>**

# ఒక రోజు ముందే.. పెన్షన్ల పంపిణీ

జారీ చేసింది. పింఛన్ల పంపిణీ తేదీలను ఇలా మార్చడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా పలు సందర్భాల్లో ప్రభుత్వం ఒకటో తేదీకి ముందే పింఛన్లు పంపిణీ చేసింది. సాధారణంగా నెల మొదటి తేదీన సెలవు దినం వచ్చినప్పుడు, లబ్ధిదారుల సౌకర్యం కోసం ముందుగానే నగదు పంపిణీ చేస్తున్నారు. ఇటీవలే జనవరి 1న నూతన సంవత్సరం సెలవు కావడంతో డిసెంబర్ 31నే పింఛన్లు అందజేశారు. ఇప్పుడు అదే తరహాలో ఫిబ్రవరి నెల పింఛన్లను కూడా ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించారు.

# క్షేత్రస్థాయిలో కార్యకర్తలకే ప్రాధాన్యం

## <u>వైసిపి అధినేత వైఎస్ జగన్</u>

కార్యకర్తలతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలూ నిర్వీర్యమయ్యాయని అన్నారు. విద్య, వైద్య రంగాలు పతనమయ్యాయని, యథేచ్ఛగా రెడ్?బుక్? రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి పాలనలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించాలని, దీనికోసం కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అన్యాయంపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరిగేలా చూడాలని పేర్నొన్నారు. జగన్? 2.0లో కార్యకర్తకే ప్రాధాన్యత అని పేర్కొన్నారు. వారే ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోను కూడా అమలు చేయలేని నాయకత్వం ఉందని పేర్కొన్నారు. మద్యం మాఫియా, ఇసుక దోపిడీ పెరిగిపోయాయని విమర్శించారు. గ్రామ స్థాయిలో బెల్టుషాపులను ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వేలం వేసి మరీ కొనుగోలు చేశారని తెలిపారు. ఇసుక ఎక్కడా ఫ్రీగా లేదని విమర్శించారు. సంక్రాంతి సంబరాల్లో విచ్చలవిడిగా వ్యవహరించారని, దీనికి ప్రభుత్వం సహకరించిందని అన్నారు. అడ్డగోలుగా రికార్డింగ్? డ్యాన్సులు ఏర్పాటు చేశారని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్?ఛార్జి చినమల్లి వెంకటరాయుడు తదితరులు పాల్గొన్నారు.

**జగన్?ను కలిసిన మైనార్టీ నాయకులు**

జగన్‌ను చినకాకానిలోని అంజుమన్? ఇస్తామియా సంస్థకు చెందిన మైనార్టీలు కలిశారు. 71.57 ఎకారల వక్ఫ్?భూమిని ఐటి పార్కు నిర్మాణం పేరుతో డీ నోటిఫై చేశారని తెలిపారు. దీనిపై జగన్? మాట్లాడుతూ.. వక్ఫ్? ఆస్తుల పరిరక్షణకు వైసిపి కట్టుబడి ఉందని అన్నారు. జగన్?ను కలిసిన వారిలో వైసిపి తూర్పు ఇన్?ఛార్జి షేక్? నూరీఫాతిమా, సయ్యద్? సలావుద్దీన్?, సర్దార్?ఖాన్? తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

# ఉపేక్షిస్తే ఉపద్రవమే!

మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారి తీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సి న అవసరం ఉందని ఎంతో కాలంగా ప్రపంచ వ్యాప్తంగా దేశాధినేతలు పదేపదే చెప్తూనే ఉన్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో ఈ మహమ్మారి యేడాదియేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం పదిహేను, పదహారేళ్ల పిల్లలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని, నేరాల సంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. తాజాగా మొన్న నిజామాబాద్ జిల్లాలో ఒక కారులో గంజాయి తరలిస్తున్న ముఠాను అడ్డుకు నేందుకు ప్రయత్నించిన ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ సౌమ్యపై కిరాతకులు కారుతోనే దాడికి ప్రయత్నించారు. దాడిలో ఆమె తీవ్రంగా గాయపడింది. ప్రాథమిక చికిత్స అందించి హైదరాబాద్లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కిడ్నీలు దెబ్బతినడంతో ఒక కిడ్నీని పూర్తిగా తొలగించారు. మరొక కిడ్నీకి డయాలసిస్ చేస్తున్నారు. ఆమె ప్రాణాలు కాపాడేందుకు వైద్యబృందం శతవిధాలా ప్రయత్నం చేస్తున్నది. ఎక్సైజ్, ఆరోగ్యశాఖ మంత్రులు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. గంజాయి అక్రమ రవాణా అడ్డుకునే క్రమంలోనే సౌమ్యపై దాడి జరగడం దురదృష్టకరమ న్నారు. నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టేదిలేదని స్పష్టం చేశారు. పోలీసులు ఇప్పటికే ఇద్దరిని అరెస్టు చేశారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇదే కాదు ఇటీవల కాలంలో మాదకద్రవ్యాల (ఛీుతీఎశీఅఎం)రవాణాను అడ్డుకునే ప్రయత్నంలో ఎందరో అధికారులపై దాడులు జరు గుతున్నాయి. మొన్న ఆ మధ్య నెల్లూరు జిల్లాలో మత్తు మందుల వ్యాపారమే కాక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న ముఠాగుట్టును రట్టు చేయడమేకాక అడ్డు కునేందుకు ప్రయత్నిస్తున్నారనే నెపంతో సామాజిక కార్యకర్తను హత్య చేయించినట్లు ఆరోపణలపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తెలుగురాష్ట్రాల్లో నిత్యం ఎక్కడో ఒక చోట ప్రధానంగా గంజాయితోపాటు మత్తు మందులు పట్టుబడుతూనే ఉన్నాయి. గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిందని చెప్పొచ్చు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లోనూ, విశాఖ ఏజెన్సీలోనూ ఇటు తెలంగాణ, ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఇటీవల కాలంలో బాగా విస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి. గతంలో ఆంధ్ర, ఒడిశా, సరిహద్దుల్లో తెలంగాణ పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీ ల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పట్లో ఆవిషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ఈ అక్రమ వ్యాపారులను ప్రోత్సహిస్తున్నది మీరంటే మీరని పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. ఇదేకాదు విదేశాల నుండి భారీఎత్తున డ్రగ్స్ అటు ఆంధ్రప్రదేశ్కు, ఇటు తెలం గాణకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్లోని ముంద్రా పోర్టులో ఇరవైఒక్కవేల కోట్లరూపాయల విలువైన మూడు వేల కిలోల హెరాయిన్ పట్టుబడినప్పుడు విజయవాడ లింక్లు వెలుగులోకి వచ్చాయి. మత్తుమందు సరఫరా కోట్ల డాలర్ల వ్యవహారంలో ఎక్కువ భాగం ఉగ్రవాదులకే చేరుతున్నదని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, ఉజ్బెకిస్థాన్తోపాటు మరికొన్ని ఆఫ్రికా దేశా లు ఇందులో విరివిగా పాల్గొంటున్నాయి. కశ్మీర్ ఉగ్రవాదు లకు, పంజాబ్ లోని మత్తుమందు సరఫరాదారులకు గట్టి సంబంధమే ఉన్నట్లు బయటప డింది. మత్తుముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్వర్క్ను ఏర్పాటుచేసుకున్నాయి. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకుంటున్నారు. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తు మందులు నలుమూలాల విస్తరిం చడంతోపాటు రసాయనికాలు తయారు చేసే యాంఫిటా మైన్ టైప్ మైన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారతదేశంలో ఈ తరహా మత్తుమందులు పెద్దమొత్తంలో ఉత్పత్తి అవుతున్నాయి. అందుబాటులోకి వస్తున్న ఆధు నిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఈమత్తుమందు వ్యాపా రులు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకులు, ఇతర వ్యవస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు బదలీచేయించే 'క్రిప్టోకరెన్సీ వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపులేకుం డాపోతున్నది. గతంలో మత్తుమందులు కొనేవారు తెలి సినా నమ్మకం ఉన్న వ్యాపారినే సంప్రదించేవారు. మత్తు మందులు తీసుకొని డబ్బులు చేతిలో పెట్టేవారు. ఆవ్యాపారి కూడా అత్యంత రహస్యంగా మూడోకంటికి తెలియకుండా మత్తు మందు తెప్పించి అప్పగించేవాడు. ఇది అత్యంత పకడ్బం దీగా జరుగుతున్నా నిఘా విభాగం అధికారులు కన్ను వేయడంతో ఎక్కడో ఒక దగ్గర దొరికిపోయేది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఇండియాలో మారుమూల ప్రాంతాల్లో కూర్చొని ఎక్కడో విదేశాల్లో ఉన్న మత్తుమందు వ్యాపారికి ఆర్డర్ ఇవ్వొచ్చు. రవాణా, చెల్లింపులు సులభం కావ డంతో విక్రయాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ మహమ్మారి ప్రపంచమంతా విస్తరించిపోయింది. మాదక ద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకూడదు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రప్రభుత్వా లు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలు చేయగలిగితే కొంతవరకైనా నియంత్రించవచ్చు.

# విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి

**మహారాష్ట్రలో జరిగిన విమాన ప్రమాదంలో ఉపముఖ్యమంత్రి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ అజిత్ పవార్ మరణించారు. విమానం ల్యాండ్ అవుతుండగా ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.**

బుధవారం పుణెలోని బారామతిలో జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారంలో అజిత్ పవార్ పాల్గొనాల్సి ఉంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగు కీలక ప్రజాసభలకు అజిత్ పవార్ హాజరుకావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే ఆయన ముంబై నుంచి బారామతికి విమాన ప్రయాణం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఉదయం ముంబయి నుంచి బారామతికి వీఎస్ఆర్ సంస్థకు చెందిన లీర్‌జెట్-45 విమానంలో బయలుదేరారు. బారామతిలో ల్యాండ్ అవుతుండగా 8:45 గంటల సమయంలో ఆయన విమానం అకస్మాత్తుగా కుప్పకూలింది. దీంతో భారీగా మంటలు చెలరేగాయి. విమానం పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత వర్గాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. సాంకేతిక లోపం కారణంగానే ఈ ఘటన జరిగినట్లుగా తెలుస్తోంది. విమానంలో అజిత్ పవార్‌తో పాటు మరో ఇద్దరు భద్రతా సిబ్బంది, ఇద్దరు క్రూ సభ్యులు ఉన్నారు.

### ధ్రువీకరించిన డీసీజీఏ

మరోవైపు బారామతి విమాన ప్రమాదాన్ని పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) ధ్రువీకరించింది. విమానం ప్రమాదంలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని పేర్కొంది. అయితే బుధవారం ఉదయం 8:45 గంటలకు బారామతిలోని రన్‌వే థ్రెషోల్డ్ వద్ద క్రాష్ ల్యాండింగ్ జరిగిందని వెల్లడించింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు మృతి చెందినట్లు తెలిపింది. ఘటనాస్థలి నుంచి ఇప్పటికే మూడు మృతదేహాలను వెలికితీసినట్లు పుణె ఎస్పీ సందీప్ సింగ్ గిల్ తెలిపారు. వాటిని గుర్తించేందుకు ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

అజిత్ పవార్, ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ సోదరుడి కుమారుడు. 2023లో ఎన్సీపీ రెండుగా చీలింది. అందులో ఒక వర్గానికి అజిత్ పవార్ ఆధ్వర్యంలో, మరో వర్గం శరద్ పవార్ నాయకత్వంలో కొనసాగుతోంది. ఆ తర్వాత అజిత్ పవార్ ఎన్డీఏ ప్రభుత్వంలో చేరి మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల పింప్రి-చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ రెండు వర్గాలు కలిసి పోటీ చేసి అందరినీ ఆశ్చర్యపర్చాయి. అజిత్ పవార్- శరద్ పవార్ మళ్లీ కలిసిపోవడంపై ఎన్సీపీ వర్గాలు ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఆనందం ఎంతో కాలం నిలవకుండానే అజిత్ పవార్ చనిపోవడంతో పార్టీ వర్గాలను కలిచివేస్తోంది.

### 1982లో రాజకీయ ప్రస్తానం

అజిత్ పవార్ 1959 జులై 22న అహ్మదాబాద్ జిల్లా డియోలాలీ ప్రవరాలో జన్మించారు. ఆయన మాజీ సీఎం శరద్ పవార్ సోదరుడి కుమారుడు. డియోలాలీ ప్రవరాలోనే పాఠశాల విద్యాభ్యాసం జరిగింది. తండ్రి మరణంతో కాలేజీ విద్యను మధ్యలోనే వదిలేశారు. 1982లో అజిత్ పవార్ రాజకీయ ప్రస్థానం మొదలైంది. చక్కెర ఫ్యాక్టరీ సహకార బోర్డు ఎన్నికల్లో తొలిసారి గెలుపొందారు. ఆ తర్వాత పుణె జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా విజయం సాధించారు. ఆ పదవిలో ఆయన సుదీర్ఘకాలంపాటు కొనసాగారు. మొదటిసారి బారామతి ఎంపీగా గెలుపొందిన అజిత్ పవార్ 1991లో తన చిన్నాన్న శరద్ పవార్ కోసం ఎంపీ పదవికి రాజీనామా చేశారు. అప్పుడు జరిగిన ఉపఎన్నికలో శరద్ పవార్ బారామతి ఎంపీగా గెలుపొంది పీవీ నర్సింహారావు కేబినెట్‌లో రక్షణ మంత్రిగా సేవలందించారు. అజిత్ పవార్ బారామతి నుంచి ఒకసారి ఎంపీగా, ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆరుసార్లు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సేవలందించారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఎక్కువకాలం సేవలందించిన వ్యక్తిగా ఆయన ఘనత సాధించారు. 2022-23 మధ్యకాలంలో మహారాష్ట్ర ప్రతిపక్ష నేతగా అజిత్ పవార్ కొనసాగారు.

అజిత్ పవార్ 2019 నవంబర్ 23న తిరుగుబాటు చేశారు. శరద్ పవార్ సారథ్యంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీని చీల్చి కొంతమంది ఎమ్మెల్యేలతో కలిసి బీజేపీ-శివసేన సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వంలో చేరారు. దేవేంద్ర ఫడణవీస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు.

### నేడు విద్యా ప్రతిష్ఠాన్‌లో అజిత్ పవార్ అంత్యక్రియలు

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ బుధవారం జరిగిన విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఆయన అంత్యక్రియలు రేపు (జనవరి 29) ఉదయం 11 గంటలకు విద్య ప్రతిష్టాన్?లో ప్రభుత్వ లాంఛనాలతో జరగనున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్? షా పవార్? అంత్యక్రియలకు హాజరుకానున్నారు. అంత్యక్రియలకు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారని నేషనలిస్ట్? కాంగ్రెస్? పార్టీ వెల్లడించింది. కాగా, అజిత్? పవార్?కు భార్య సునేత్ర, ఇద్దరు కుమారులు పార్థ్?, జే ఉన్నారు. సునేత్ర రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నారు.



### ప్రధాని మోదీ, మంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారు వెంటనే మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్?కు ఫోన్ చేసి ప్రమాద వివరాలను, తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాద వార్త తెలియగానే అజిత్ పవార్ కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటనా స్థలానికి బయలుదేరారు. సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సేవలు, భద్రతా బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మూడు మృతదేహాలను బారామతి మెడికల్ కాలేజీకి తరలించామని, మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని పుణె ఎస్పీ తెలిపారు. డీజీసీఏ అధికారుల బృందం కూడా ప్రమాద స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించింది.

### అజిత్‌పవార్ మృతికి నివాళులు అర్పించిన లోక్‌సభ



ముంబయి : విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌కి లోక్‌సభ నివాళులు అర్పించింది. బుధవారం ఉదయం బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్? పవార్? సహా నలుగురు మరణించిన సంగతి తెలిసిందే. అజిత్ పవార్ భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం విద్యా ప్రతిష్టాన్ మైదానానికి తరలించారు. ఈ ఘటనపై ప్రధాని మోడీ ఎన్‌సిపి (ఎస్‌పి) చీఫ్ శరద్ పవార్‌తో మాట్లడారు. అజిత్ పవార్ మృతికి సంతాపం తెలిపారు. తొలుత శరద్ పవార్ బారామతిలోని అజిత్ పవార్ భౌతిక కాయాన్ని ఉంచిన అహల్యా దేవి హోల్కర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీని సందర్శించారు. విమానం రాడార్ ప్రకారం..విమానం ముంబయి నుండి 8.10గంటలకు బయలు దేరింది. 8.45గంటలకు రాడార్ నుండి అదృశ్యమైంది. నాలుగు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అజిత్‌పవార్ బారామతికి వెళ్లాల్సి వుందని అధికారిక సమాచారం. విటి ఎస్‌ఎస్‌కె విమానం ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తుండగా, విమానం రన్‌వే పక్కకు వెళ్లి కూలిపోయి, పేలిపోయిందని బారామతి విమానాశ్రయ అధికారి శివాజి తవారే తెలిపారు. ఈ విమానం లియర్‌జెట్ 45 , ముంబయి నుండి చార్టర్డ్ చేయబడిందని అన్నారు. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్?కు గల కారణం ఇంకా నిర్ధారించబడలేదు. సాంకేతిక అంశాలు, ప్రత్యక్ష సాక్షులను విచారించిన అనంతరం మరిన్ని వివరాలను విడుదల చేస్తామని అన్నారు.

### అజిత్? పవార్? రాజకీయ ప్రయాణం

ఎన్‌సిపి చీఫ్ అజిత్ పవార్ మహారాష్ట్రకు వరుసగా దీర్ఘకాలంగా ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు. వేర్వేరు ప్రభుత్వాల్లో ఆరు సార్లు ఇదే పదవిలో కొనసాగారు. పృధ్వీరాజ్ చౌహాన్, దేవేంద్రఫడ్నవీస్, ఉద్ధవ్ థాకరే మరియు ఏక్‌నాథ్ షిండేల కేబినెట్‌లో ఆయన డిప్యూటీసిఎంగా కొనసాగారు. ఆయనకు భార్య సునేత్ర పవార్, ఇద్దరు కుమారులు ఉన్నారు. 1982లో కోఆపరేటివ్? షుగర్? ఫ్యాక్టరీ బోర్డ్?కి ఎన్నికై .. తన రాజకీయ ప్రయాణానిన ప్రారంభించారు. 1991లో పూణె జిల్లా సెంట్రల్ కోఆరేటివ్ బ్యాంక్? చైర్మన్‌గా ఎన్నికయ్యారు. 1991లో బారామతి నియోజకవర్గం నుండి లోక్?సభకు మొదటిసారి ఎన్నికైనప్పటికీ.. శరద్ పవార్ కోసం తన స్థానాన్ని వదులుకున్నారు. బారామతి నుండి వరుసగా ఏడుసార్లు మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2019 నవంబర్?లో ఆయన ఎన్‌సిపిలో చీలికను తీసుకువచ్చి, బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వంలో చేరారు. అనంతరం ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఫిబ్రవరి 2024లో, ఎన్నికల సంఘం అజిత్ పవార్ నేతృత్వంలోని వర్గానికి పార్టీ పేరు మరియు గుర్తింపును ప్రదానం చేసింది.

## అజిత్ పవార్ మృతికి ఏపీ కేబినెట్ సంతాపం



విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణించడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సంతాపం తెలిపింది. ఈ రోజు ఉదయం జరిగిన కేబినెట్ సమావేశంలో సంతాప తీర్మానం చేసింది. భేటీ ప్రారంభమైన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అజిత్ పవార్ విమాన ప్రమాద వార్తను ప్రస్తావించారు. ప్రమాదంలో అజిత్ పవార్ మరణించడంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాద విషయం తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యానని చంద్రబాబు చెప్పారు. అజిత్ పవార్ తో తనకున్న పరిచయాన్ని సీఎం గుర్తుచేసుకున్నారు. అజిత్? పవార్? మృతి మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని లోటని చంద్రబాబు అన్నారు. అజిత్ పవార్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ మంత్రులు మౌనం పాటించారు.

### పవార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన పవన్, జగన్, కేటీఆర్

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. ఏపీ సీఎం చంద్రబాబు అజిత్ పవార్ మరణంపై తీవ్ర విచారం వ్య?క్తం చేశారు. "ఈ ఉదయం విమాన ప్రమాదంలో అజిత్ పవార్ అకాల మరణం వార్త విని తీవ్రంగా కలత చెందాను. ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అనుచరులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి" అని చంద్రబాబు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కూడా, అజిత్ పవార్ ఆకస్మిక మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పవార్ మరణం ప్రజా జీవితానికి తీరని లోటని ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, మహారాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ సీఎం వైఎస్ జగన్, బీఆర్ఎస్ వ?ర్కింగ్ ప్రెసిడెంట్? కేటీఆర్? కూడా తమ సంతాపాన్ని ప్రకటించారు. ఎన్డీయే భాగస్వామ్య పక్ష నేత అయిన పవార్ ప్రజాసేవ చిరస్మరణీయమని పవన్ కొనియాడారు. క్షేత్రస్థాయిలో బలమైన సంబంధాలున్న అనుభవజ్ఞుడైన నేతను కోల్పోయామని, మహారాష్ట్ర రాజకీయాలకు ఇది తీరని లోటని కేటీఆర్ అన్నారు.





## అజిత్ పవార్ విమాన ప్రమాదానికి కారణమదే! : రామ్మోహన్ నాయుడు



మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమాన ప్రమాద ఘటనపై పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఈ ప్రమాదానికి సరైన వెలుతురు లేకపోవడమే కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలింద న్నారు. మహారాష్ట్ర గవర్నర్, సీఎం, పౌర విమానయాన శాఖ, డీజీసీఏ అధికారులతో కలిసి విమాన ప్రమాద స్థలానికి కేంద్ర మంత్రి బయలుదేరారు.

అంతకుముందు ఇదే అంశంపై డీజీసీఏ వర్గాలు స్పందిస్తూ.. ల్యాండింగ్ సమయంలో రన్‌వేను గుర్తించడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు పేర్కొన్నాయి. పైలట్ల నుంచి ఆపదలో ఉన్నామని తెలియజేసే మేడే కాల్స్ రాలేదని వెల్లడించినట్లు సమాచారం.

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

జిల్లాలో అప్పడా రిజిస్ట్రేషన్స్ ఈ నెలాఖరు నాటికి

# నూరు శాతం పూర్తి కావాలి

**అలసత్వం వహించే అధికారులపై చర్యలు ఉంటాయి.-జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





**భీమవరం: జనవరి 28 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అప్పడా రిజిస్ట్రేషన్ల పై మత్స్య శాఖ అధికారులు, ఎఫ్ డి ఓ లు, ఎండివోలతో మండలాలు వారిగా గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో 1,31,436 ఎకరాలలో ఆక్వాసాగు జరుగుచున్నదని, ఇప్పటివరకు 66,340 ఎకరాల విస్తీర్ణంలో అప్పడా రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం జరిగిందని, 39,413 ఎకరాలు అప్పడాలో రిజిస్టర్ కావలసి ఉందన్నారు. ఈ నెలాఖరు నాటికి నూరు శాతం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేయించాలని మత్స్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ కారణాల దృష్ట్యా 25,315 ఎకరాల రిజిస్ట్రేషన్లకు అవకాశం లేదన్నారు. చెరువులు, రొయ్యల సాగు రైతులు అందరూ వెంటనే అప్పడాలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల ద్వారా చట్టబద్ధ అనుమతి, ప్రభుత్వ పథకాలలబ్ధి, వివాదాల నివారణ వంటి ప్రయోజనాలు కలుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ ఆక్వా సాగు విస్తీర్ణం ఉన్న ఆకివీడు, భీమవరం, గణపవరం, మొగల్తూరు, నరసాపురం, కాళ్ళ, వీరవాసరం మండలాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రైతులు రిజిస్ట్రేషన్లు చేయించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులను తక్షణ రిజిస్ట్రేషన్ల కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులు ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ లో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ సురేష్, సహాయ సంచాలకులు ఎల్ఎల్ రాజు, ప్రసాద్, ఎంపీడీవోలు, ఎఫ్ డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆనందరావు ఇమేజ్‌ను డామేజ్ చేసేందుకే..

# తెర వెనుక కుట్రలు...

**బీచ్ ఫెస్టివల్ భారీ స్థాయిలో విజయవంతాన్ని జీర్ణించుకోలేక కొందరు అసూయపరులు అక్కస్సు...**

- కిరాయి ఇచ్చిమరీ అసత్య ఆరోపణలు, తప్పుడు మీడియా కథనాలు ...
- ఆనందరావును విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు...
- సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు హెచ్చరిక...



**అమలాపురం జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం సముద్ర తీరాన జరిగిన సంక్రాంతి బీచ్ ఫెస్టివల్ విజయవంతం కావడమే కాకుండా జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది. జిల్లా ప్రజల సంతోషాలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ఆనందరావు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్ర గోవా, కోకో బీచ్‌ను రాష్ట్ర పండుగగా రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించింది. కనీ వినీ ఎరగని రీతిలో బీచ్ ఫెస్టివల్ సంబరాలు జరిగాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుండి 6 లక్షలకు పైబడి జనం తరలివచ్చారు. వచ్చిన ప్రతివారూ వచ్చినందుకు సంతోషించారు అలాగే బీచ్ ఫెస్టివల్ జనసంద్రంగా మారింది. సూపర్ డూపర్ గా విజయవంతం కావడంతో ఎమ్మెల్యే ఆనందరావు ఇమేజ్ ఒక్కసారిగా తారస్థాయికి చేరింది. అయితే కొందరు ఆనందరావుకు ప్రజల్లో ఇమేజ్ పెరగడం జీర్ణించుకోలేక అక్కస్సు కక్కుతున్నారు. ఆయన ఇమేజ్ ను డామేజ్ చేసేందుకు కొందరు తెర వెనుక రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఎంతో ప్రజాదారణ పొందిన బీచ్ ఫెస్టివల్‌లో అవినీతి జరిగిందని, ప్రజాధనం దుర్వినియోగం అయిందని కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.. మొత్తం బీచ్ ఫెస్టివల్‌కు ప్రభుత్వానికి కోటి రూపాయల లోపే ఖర్చు అవ్వగా, నిర్వాహకులు ఎవ్వరివద్ద ఒక్క పైసా కూడా వసూలు చేయకపోగా, నీతి, నిజాయితీగా పని చేసి గ్రామ పెద్దలు సొంత డబ్బును డొనేషన్ ఇచ్చి కొన్ని సదుపాయాలు కల్పించారు. అయినప్పటికీ కుట్రతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎస్సీ సెల్ నాయకులు మండిపడ్డారు. వైసీపీ ముసుగులో కొందరు వెనుక ఉండి పెయిడ్ ఆర్టికల్స్ వ్యక్తుల ద్వారా మాట్లాడిస్తున్నారని, తప్పుడు ఆరోపణలతో కొన్ని పత్రికల్లో అసత్య వార్తలు రాయిస్తున్నారని అన్నారు. నిజమైన ఆధారాలు లేకుండా ఇలా రాయడం పత్రిక రంగానికే సిగ్గుచేటు అని ఇటివంటి దిగజారుడు వార్తల్ని ప్రజలు సహించరని డబ్బులు కోసం కక్కుర్తి పడి వార్తలు రాసే కొంత మందికి ఇది సమంజసం కాదని హెచ్చరించారు. ఎక్కడ అవినీతి జరిగిందో, ఎక్కడ ప్రజాధనం దుర్వినియోగం అయిందో నిరూపించాలంటూ నాయకులు సవాల్ విసిరారు. ఇలా చౌకుబారు మాటలు కట్టి పెట్టకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అవసరమైతే అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సీ సెల్ నాయకులు తేల్చి చెప్పారు. అభివృద్ధి ఆనందరావుగా ఆనతి కాలంలోనే పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యేని ఏమీ చెయ్యలేక, బీచ్ ఫెస్టివల్‌తో ఇటు ప్రజల్లోనూ, అటు ప్రభుత్వంలోనూ మంచి పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే ఆనందరావు జిల్లాలో సీనియర్ అయినందున ప్రభుత్వంలో లేదా పార్టీ లో మంచి హోదాకు ఎదుగుతారని భయంతో అయన మీద అయన బురదజల్లడానికి ఇదే మంచి తరుణం అని భావించి కుట్రదారులు పైకి నటిస్తూ ,తెర వెనుక కుట్రలు చేస్తూ దిగజారిపోయి లక్షల మంది మెచ్చుకున్నా బీచ్ ఫెస్టివల్ ను అడ్డుపెట్టుకొని పెయిడ్ నాయకులు, పెయిడ్ విలేకరులతో తప్పుడు వార్తలు, కథనాలు వ్రాయిస్తూ మురిసి పోతున్నారని , మీరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని తప్పుడు కథనాలు చెప్పించినా ఎమ్మెల్యే ఆనందరావు నిజాయితీ ముందు నిలబడవని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమం లో కాట్రు కృష్ణ,బుడితి రాజు, కుంచె రమేష్ ,తులసి అంబెద్కర్ , కాట్రు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి చేయకుండానే జాతికి అంకితం

**ప్రారంభిస్తే పెను ప్రమాదం జరిగేది - వెలిగొండపై జలవనరులశాఖ మంత్రి నిమ్మల**



**అమరావతి, జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** వెలిగొండ పనులు పూర్తి చేయకుండానే పోలీసు పహారా మధ్య జాతికి అంకితం చేశారని, నీటిని వదిలితే పెను ప్రమాదమే జరిగేదని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. వెలగపూడి సెక్రటేరియట్లో జరిగిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఈ విషయంలో జగన్? నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాల ప్రజలను నిలువునా మోసం చేశారని అన్నారు. జాతికి అంకితం చేసే నాటికి హెడ్? రెగ్యులేటర్? టన్నెల్? పనులు పూర్తికాలేదని, అప్పుడు నీరు వదిలితే కూలిపోయేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 2,200 క్యూమిక్? మీటర్ల పని చేశామని, వచ్చే జూన్? నాటికి 2,100 క్యూమిక్? మీటర్ల పని పూర్తిచేస్తామని అన్నారు. ఒకటో టన్నెల్?లో 1.20 లక్షల క్యూమిక్? మీటర్ల మట్టి తీయాలన్నారు. టన్నెల్?-2 పనులు చేయడానికి వీలుగా ఒకటో టన్నెల్?లో చేసిన ఐదు మార్గాలను పూడ్చి వేయాలన్నారు. లైనింగ్? పనులూ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఫీడర్? కాలువ పనులూ పూర్తికాలేదని తెలిపారు. భౌగోళిక పరిస్థితి రీత్యా లైనింగ్?, సిసివాల్? లేకుండా నీరు బయటకు పోదని, ఈ నెలలో ఆ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో తీగలేరు పనులు పూర్తయ్యాయని, గేట్లు తయారీ జరుగుతోందని పేర్కొన్నారు. తూర్పు ప్రధాన రెగ్యులేటర్? పనులు జరుగుతున్నాయని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని వైసిపి ఎమ్మెల్యేలు కోరుతున్నారని, అంటే ప్రాజెక్టు పూర్తవలేదని వారు అంగీకరించినట్లేగా అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.570 కోట్లు ఖర్చు చేశామని, ఫీడర్? కెనాల్?, లైనింగ్? వాల్స్?కు రూ.456 కోట్లు మంజూరు చేశామని అన్నారు.

# స్త్రీ శక్తి'తో ఆర్థిక స్వావలంబన

**రవాణాశాఖ మంత్రి రామ్ ప్రసాద్‌రెడ్డి**



**అమరావతి, జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు వారి స్వావలంబన, భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్?ప్రసాద్?రెడ్డి తెలిపారు. స్త్రీ శక్తి పథకం మహిళలకు సంపూర్ణంగా సంతృప్తిని ఇచ్చిందన్నారు. విజయవాడలోని ఆర్?టిసి హౌస్?లో బుధవారం ఆర్?టిసి ఎమ్?డి ద్వారకా తిరుమలరావుతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా పరిష్కారం కాని ఆర్?టిసి సమస్యలను ఒక్కొక్కటిగా తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు. ఈ పథకాన్ని ఇప్పటి వరకు 40 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకున్నారన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్?టిసికి రూ.1,388 కోట్లు సబ్సిడీని ప్రభుత్వం అందించిందన్నారు. పథకం అమలుతో బస్సుల్లో మహిళా ప్రయాణికుల శాతం 40 నుంచి 63.4 శాతానికి, రోజువారీ మహిళా ప్రయాణికుల సంఖ్య 16.11 లక్షల నుంచి 24.14 లక్షలకు పెరిగిందన్నారు. పెరిగిన డిమాండ్?కు అనుగుణంగా 1,413 అదనపు ట్రిప్పులు, 64,647 అదనపు కిలోమీటర్లు ఆపరేట్? చేస్తున్నామని ఆయన వివరించారు. ప్రయాణికుల సౌకర్యార్థం 63 బస్టేషన్లలో ఆర్?ఒ వాటర్? ప్లాంట్లు, మరుగుదొడ్ల పునరుద్ధరణకు 152 బస్టేషన్లకు రూ.24 కోట్లు వెచ్చిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్?టిసి ఎమ్?డి ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్?టిసిలో చాలా మార్పులు జరిగాయని, ఉద్యోగుల ప్రమోషన్లు, మెడికల్?గా అన్?ఫిట్? అయిన వారిలో 51 మందికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మొత్తమ్మీద 682 మంది మెడికల్? అన్?ఫిట్? కాగా, స్క్రీనింగ్?కు 200 మంది హాజరయ్యారని, వీరిలో 149 మందికి ఆర్థికసాయం చేకూరిందన్నారు. ఆర్?టిసికి అధునాతన టెక్నాలజీతో రాబోయే రోజుల్లో బస్సులు వస్తాయన్నారు. బస్? టిక్కెట్ల ద్వారానే కాకుండా కార్గో సర్వీస్? ద్వారా రూ.200 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. సమీక్ష అనంతరం కార్గో ఆదాయంలో ప్రతిభ కనబర్చి అధిక లాభాలు తీసుకొచ్చిన జిల్లాల అధికారులకు మంత్రి, ఎమ్?డి ప్రశంసా పత్రాలు, నగదు అవార్డులు అందజేశారు. అనంతరం విజయవాడ బస్టేషన్?లో నూతనంగా నిర్మించిన కార్గో డెలివరీ పాయింట్? కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్? డైరెక్టర్లు కెఎస్? బ్రహ్మానందరెడ్డి (అడ్మిన్?), జివి రవివర్మ (ఇంజినీరింగ్?), ఎ అప్పలరాజు (ఆపరేషన్స్?), జోన్? ఎగ్జిక్యూటివ్? డైరెక్టర్లు, జోన్? అధికారులు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించిన ఎస్‌పి ప్రతాప్




**ఏలూరు, జనవరి, 28 : (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ఏలూరు జిల్లా పెదవేగి నందు ట్రైనింగ్ సెంటర్ ను ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ సెల్ కిషోర్ ఐపీఎస్ వారు సందర్శించి ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న SCTPC లతో సదస్సు ను నిర్వహించినారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ శిక్షణ పొందుతున్నటువంటి సిబ్బంది నాలుగు విషయాలు అనగా చట్ట వ్యవస్థ, ప్రజాసేవ, క్రమశిక్షణ, నిజాయితీ జీవితమంతా లక్ష్యాలుగా కొనసాగించాలని ట్రైనీలకు సూచించారు. ప్రజా సేవ లోకి అడుగు పెడుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల లో తర్ఫీదును ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది పొందాలి అని, సిబ్బంది ప్రజల పట్ల మర్యాద, సానుభూతి, బాధ్యతా భావంతో వ్యవహ రించాలని, నేరాల నిరోధంతో పాటు ప్రజల్లో నమ్మకం కల్పించడం కూడా పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. తర్ఫీదు లో నుంచి నేర్చుకుంటూ, సీనియర్ అధికారుల సూచనలను గౌరవించాలని, శారీరకంగా మానసికంగా ఫిట్?గా ఉండాలని సూచించారు. ట్రైనింగ్ సమయంలో మొబైల్ మరియు సోషల్ మీడియా వినియోగంలో కచ్చితమైన పరిమితులు పాటించాలని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ గారు ట్రైనింగ్ సెంటర్? లోని బ్యారక్కులు, కిచెన్?, మెస్? మరియు గ్రౌండ్స్?ను పరిశీలించి శానిటేషన్, హైజీన్, నీటి సౌకర్యాలు, లైటింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలు మరియు ఆదేశాలు ఇచ్చినారు.ట్రైనీ లకు అందు బాటులో ఉన్న ట్రైనింగ్ పరికరాలను చూసి, వారంతా క్రమం తప్పకుండా శారీరక వ్యాయామాలు చేయాలని, డ్రిల్లుల్లో మెరుగైన ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ ఎన్ సూర్య చంద్రరావు గారు డీఎస్పీ ప్రసాద్ గారు సీఐ లు రామారావు గారు రఘు గారు, చీఫ్ డ్రిల్ ఇన్స్ట్రక్టర్ కృష్ణం రాజుగారు మరియు డి.టి.సి. సిబ్బంది పాల్గొన్నారు.



# బంగ్లాదేశ్‌లో అరెస్టుయిన 9 మంది మత్స్యకారుల విడుదలకు తక్షణ చర్యలు


- మంత్రి అచ్చెన్నాయుడు వినతితో వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం లేఖ



**అమరావతి, జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** విజయనగరం జిల్లాకు చెందిన 9 మంది మత్స్యకారులను బంగ్లాదేశ్ నౌకాదళం అరెస్టు చేసిన ఘటనను రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు వెంటనే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లగా, దీనిపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా గారికి లేఖ రాసి మత్స్యకారుల విడుదలకు అవసరమైన దౌత్య చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి మాట్లాడుతూ, విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్?కు చెందిన మెకానైజ్డ్ ఫిషింగ్ బోట్ (రిజిస్ట్రేషన్ నెం. ×చీణాూా-ఎ5-వీవీ-75) అక్టోబర్ 13, 2025న ఉదయం 4 గంటలకు లోతు సముద్ర చేపల వేటకు బయలుదేరిన సమయంలో, అందులో ఉన్న 9 మంది మత్స్యకారులు వాతావరణ పరిస్థితులు, సముద్ర ప్రవాహాల కారణంగా అనుకోకుండా అంతర్జాతీయ సరిహద్దులు దాటారని తెలిపారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ నౌకాదళం వారిని అరెస్టు చేసినట్లు వివరించారు. అక్టోబర్ 22, 2025న సమీప ప్రాంతంలో వేట చేస్తున్న మరో పడవ సిబ్బంది ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చిందని, అప్పట్లో పడవ డ్రైవర్ బంగ్లాదేశ్ నౌకాదళం తమను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపినట్లు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లగానే, మత్స్యకారుల కుటుంబాల పరిస్థితిని పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి వెంటనే స్పందించారని, కేంద్ర విదేశాంగ, హోంశాఖల ద్వారా బంగ్లాదేశ్ ప్రభుత్వంతో దౌత్య పరమైన చర్చలు జరిపి మత్స్యకారులు మరియు వారి పడవను సురక్షితంగా విడుదల చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారిని కోరుతూ లేఖ రాసినట్లు తెలిపారు. కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్?లో 13 మంది, పశ్చిమ బెంగాల్?లో 122 మంది బంగ్లాదేశ్ మత్స్యకారులు నిర్బంధంలో ఉన్నారని, పరస్పర విడుదల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఈ అంశాన్ని మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని సీఎం చంద్రబాబు గారు కోరినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. బంగ్లాదేశ్?లో అరెస్టయిన 9 మంది మత్స్యకారుల కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాయని పేర్కొన్న మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం వారి పక్షాన నిలబడి కేంద్రంతో నిరంతరం సమన్వయం చేస్తూ మత్స్యకారుల త్వరిత విడుదల కోసం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# కోరికలు తీర్చే కల్పవల్లి వారాహిమాత

## -వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు



**రాజమహేంద్రవరం, జనవరి 28(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** కొంతమూరు మండలం రాజమండ్రి రూరల్ పరిధిలోని కోరుకొండ రోడ్, కొంతమూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వారాహిదేవి పీఠంలో ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆజ్ఞా పీఠికతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల జనవరి 26 (సోమవారం) నుండి జనవరి 28 (బుధవారం) వరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఇందులో శ్రీ సుదర్శన యజ్ఞం, హోమాలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి 28న ప్రత్యేక అభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవి అనుగ్రహం పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు. శాంతి, ఐశ్వర్యం, సమృద్ధి కలగాలని ఆకాంక్షతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని గ్రామస్తులు పిలుపునిచ్చారు. కొంతమూరులో కొలువున్న వారాహి దేవి అమ్మవారి పీఠము ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తుల సమక్షంలో అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అమ్మవారి కృపాకటాక్షాలు అందరికీ లభించి, ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యంతో జీవించాలని ఆకాంక్షించారు. వారాహి దేవి ఆశీస్సులతో ధర్మ పరిరక్షణ మరింత బలపడాలని ఆయన పేర్కొన్నారు. బిజెపి అంటే హిందూ, ముస్లిం, క్రైస్తవుల పార్టీ అని అన్ని పార్టీల కలయిక బీజేపీ అని, కష్టాల్లో ఉన్న వారికి అండగా హైందవధర్మం కాపాడుకుంటూ ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. కోరుకొండ దేవాలయానికి 25 లక్షలు, మహిళలకు రెండు లక్షల రూపులు, 250 కుటుంబాలకు ప్రతినెల పది నుంచి 20 కేజీల బియ్యం మూడు నియోజకవర్గాల పంపిణీ చేస్తున్నవని ఆయన అన్నారు. కాన్సర్ తో బాధ పడుతున్న విద్యార్థికి లక్ష రూపాయలు సహాయం చేసానని ఆయన తెలిపారు. కుల మతాలకు అతీతంగా ఆలయాలు ధర్మాలు కాపాడుకోవడం మన బాధ్యతని ఆర్ఎస్ఎస్ లో చేరడం, హిందూ ఆలయాలను ధర్మాలు కాపాడుకోవటం మన బాధ్యతని ఆయన మరోసారి తెలియజేశారు. ఎవరన్నా హిందూ ధర్మాలని, దేవాలయాల గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకునేది లేదని అటువంటి వారిపై వెంటనే చర్యలు తీసుకుంటానని ఆ సమాచారం మాకు తెలియజేయాలని ఆయన కోరారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వారు మనం ధర్మాన్ని పాడు చేసే విధంగా కుట్ర పన్నుతుందని అలాంటివారు ఎవరైనా ఉంటే నాకు సమాచారం తెలియజేయాలి కోరారు. ప్రస్తుతానికి ఈ ఆలయానికి లక్ష రూపాయలు విరాళము డొనేట్ చేసినట్టు ఆయన తెలిపారు.



# టీచర్ డిప్యూటేషన్ సరికాదు

## -గిరిజన విద్యార్థి సంఘం నాయకులు



**అనంతగిరి, జనవరి 28 (తెలుగురాష్ట్రం విలేఖరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పెద్దకోట పంచాయతీ మద్రేబు పాఠశాలలో 38 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ ఇద్దరు టీచర్లు ఉన్నారు. కానీ ఒక టీచరు డిప్యూటేషన్ కింద చిలకలగేడ్డ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న వంతవానిపాలెం పాఠశాలలో 8 మంది పిల్లలు ఉన్నారు. ఒక టీచర్ ఉన్నారు. 8 మంది పిల్లలు ఉన్న పాఠశాలలో మద్రేబు పాఠశాల నుండి డిప్యూటేషన్ కింద ఒక టీచర్ నీ మండల స్థాయి విద్యాశాఖ అధికారి నియమించడం జరిగింది. అలాగే అంతగిరి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న వెంకట పంచాయతీ గోమంగిపాడు పాఠశాలలో 35 మంది విద్యార్థులు ఉన్నారు. ఇద్దరు టీచర్లు ఉన్నారు కానీ బోర్ర స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న కొండిబ పంచాయితీ సింగర్భ పాఠశాలలో 22 మంది పిల్లలు ఉన్నారు.. ఒక టీచర్ ఉన్నారు. కానీగోమ్మంగిపాడు పాఠశాల నుండి డిప్యూటేషన్ కింద సింగర్భ పాఠశాలకు ఒక టీచర్ ని మండల విద్యాశాఖ అధికారి నియమించారు.జిపిఎస్ పాఠశాలలో సింగిల్ టీచర్ ఉండాలని తెలిసి కూడా అక్కడ తక్కువ మంది పిల్లలు ఉన్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారి స్కూల్ కాంప్లెక్స్ లు వేరైనప్పటికీ వాళ్లకి నచ్చినట్టు టీచర్ని డిప్యూటీషన్ కింద తార్ మార్చేయడం సరికాదని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బద్నైనా చంటిబాబు, మాధవరావు, బాబ్జి, డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి మండల విద్యాశాఖ అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించిన నవీన్

**టీ. నర్సాపురం, జనవరి 28 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** మండలంలోని జర్నలిస్టులకు పోలవరం నియోజకవర్గం ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ చింతలపూడి నవీన్ ఒక్కొక్కరికి పదిహేను లక్షల రూపాయల పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పసుమర్తి రాము మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన, అధికారులు మారినా కానీ విలేకరులకు కుటుంబాలకు ఎవరు కూడా ఏమీ చేయలేదన్నారు. చింతలపూడి నవీన్ ఎన్నడూ లేని విధంగా విలేకరుల కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాదెండ్ల కృష్ణ గిరికుమార్, మరీదు నాగేశ్వరరావు, నందికొండ రామకృష్ణ, పరస శ్రీను సుందరం తదితరులు పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ఫిర్యాదుదారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి అభిప్రాయాలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ...

## -పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులను మరింత నాణ్యతతో పరిష్కరించాలి..-పరిష్కరించిన ఫిర్యాదులే మరల ప్రారంభించడం అంటే అధికారులు చేసిన పరిష్కారాన్ని ప్రశ్నించుకోవాలి...-ప్రజల సమస్యలను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అధికారులు కృషి చేయాలి..-...... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: జనవరి 28,2026.(తెలుగు రాష్ట్రం విలేఖరి):** ప్రజల స్థానంలో మనమే ఉంటే సమస్యను ఎలా పరిష్కరించుకోవాలని ఆలోచన చేస్తామో అదే రీతిలో పి జి ఆర్ ఎస్ సమస్యలను కూడా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదులపై లబ్దిదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలకు అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. పాలకొల్లు మండలం అరట్లకట్ల గ్రామ నివాసి చోప్పుల లక్ష్మీకాంతం, పెంటపాడు గ్రామం మహమ్మద్ జెరీనా, కవిటం గ్రామం కోట వెంకట గోవింద సత్యనారాయణ, పెనుగొండ గ్రామం సత్తి సీతాదేవి, అత్తిలి గ్రామం కానుమిల్లి విజ్ఞ కిషోర్ లతో స్వయంగా ఫోన్ చేసి పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో అర్జీదారులకు వేగవంతమైన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వారితో మమేకమై వారి సమస్యను పూర్తిగా విని పరిష్కారం చేయాలని సూచించారు. కింది స్థాయి సిబ్బందికి అప్పగించి ఏదో ఒక సమాధాన్ని ఎట్టి పరిస్థితుల్లో పంపించవద్దని, కొంచెం సమయం ఫిర్యాదులకు కేటాయించి నాణ్యతగా పరిష్కరించాలని తెలిపారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదు మరల అదే ఫిర్యాదు పై ప్రజలు రావడం సమంజసం కాదని, వారికి మనకి సమయం కూడా వృధా అవుతుందని గమనించాలన్నారు. మంచి పరిష్కారం మంచి అధికారిగా గుర్తింపు తెస్తుందని, ఇది చిరస్థాయిగా నిలుస్తుంది అన్నారు. పి.జి.ఆర్.ఎస్ పరిష్కారాల్లో అలసత్వం వహించే అధికారులకు షోకాజ్ నోటీసులను జారీ చేయాలని డిఆర్ఓను ఆదేశించారు. ఈ సందర్భంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి ఉన్నారు.




# జిల్లా సమాచార శాఖ, భీమవరం నుండి జారీ చేయడమైనది.



**ఏలూరు, జనవరి, 28 : (తెలుగు రాష్ట్రం విలేఖరి):** జిల్లాలో ఎస్ఎస్ సి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యా శాఖాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి ఎస్ఎస్ సి పరీక్షల సన్నద్ధత, 100 రోజుల ప్రణాళికలపై ఉపాధ్యాయులు, బుధవారం ఎం ఈ ఓలు, విద్యా శాఖాధికారులతో కలెక్టర్ టెలికాన్ఫెరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎస్ఎస్ సి పరీక్షలలో జిల్లా నూరు శాతం ఉతీర్ణత సాదించేందుకు జిల్లాలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రధాన ఉద్దేశ్యమని, ఉపాధ్యాయులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఇంతవరకు 56 రోజులు పూర్తి అయిందని, తరగతుల వారీగా విద్యార్థుల విద్యా సామర్థ్య స్థాయిలు తెలుసుకుని, విద్యార్థులు ఏ సబ్జెక్టు లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఆయా సబ్జెక్టుల బోధనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మిగిలిన 46 రోజులు విద్యార్థులు కష్టపడి విద్యాభ్యాసం చేసేలా పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. విద్య ప్రాధాన్యత పట్ల, విద్యా ద్వారా ఉన్నతస్థాయికి ఏ రకంగా చేరుకోవచ్చో అనే అంశాలపై విద్యార్థులలో ప్రేరణ కలిగిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. నూరు శాతం అత్యుత్తమ ఫలితాలు సాదించేందుకు కృషిచేసిన పాఠశాలలను సత్కరిస్తామన్నారు. పరీక్షలకు సన్నద సమయంలో విద్యార్థినీ, విద్యార్థులలో ఎటువంటి ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులు చూడాలన్నారు. డీ ఈ ఓ వెంకటలక్ష్మమ్మ, ఎంఈ ఓ లు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఉన్న వివరాలను పరిశీలించుకోడి.

## - రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఉన్న వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు



**పాలకోడేరు: జనవరి 28,2026.** పట్టాదారు పాసుపుస్తకాలు తప్పులు ఏమైనా ఉంటే పరిశీలించుకుని వాటిని సరి చేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామ సచివాలయంలో రైతులతో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పట్టాదారు పాసు పుస్తకంలో తప్పులు సరిచేసుకోవడంలో పలు సూచనలను, సలహాలను రైతులకు వివరించారు. ప్రతి రైతు తన హక్కులను కాపాడుకోవడానికి భూ రికార్డులు సరి చూసుకోవడం ఒక కీలక బాధ్యతని అన్నారు. అందుకోసం అధికారులు పూర్తిగా సహకరిస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి విస్తీర్ణం, సర్వే నంబర్, ఖాతాదారు పేరు, ఆధార్ నంబర్, పంట వివరాలు, బ్యాంకు ఖాతా వంటి అంశాల్లో చిన్న తప్పులు కూడా రైతులకు నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, భూ సంబంధిత లావాదేవీలు అన్నీ పట్టాదారు పాస్ పుస్తకం ఆధారంగానే జరుగుచున్నందున, పాస్ పుస్తకాల్లోని వివరాలు పూర్తిగా సరైనవిగా ఉండటం అత్యంత అవసరమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ ఎన్.విజయలక్ష్మి, డి.టి రఘు, ఆర్.ఐ రాఘవ రాజు, వీఆర్వో కృష్ణంరాజు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ బంగారు చోరీ కేసు ఛేదన

## -- నిందితుడి అరెస్ట్. - సుమారు ఏడు కోట్ల విలువైన 4.49 KG ల బంగారు ఆభరణాలు స్వాధీనం.





**చింతలపూడి జనవరి 28 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** చింతలపూడి పట్టణంలోని కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ లో 09.09.2025 ఉదయం 11 గంటల సమయంలో ఆడిట్ నిమిత్తం హెడ్ ఆఫీసు నుండి వచ్చిన ఆడిటర్ వడ్లమూడి ఉమా మహేశ్ నిబంధనలకు విరుద్ధంగా లాకర్లలోని మొత్తం బంగారాన్ని బయటపెట్టి ఆడిట్ నిర్వహించాడు.సాయంత్రం సమయంలో బ్రాంచ్ మేనేజర్ బయటకు వెళ్లిన అవకాశాన్ని ఉపయోగించుకుని, క్యాషియర్?ను కూడా బయటకు పంపి, ముందుగా తెచ్చుకున్న బ్యాగ్?లో 378 కవర్లలో ఉన్న 4.490 కిలోల బంగారు ఆభరణాలు (సుమారు రూ.7 కోట్ల విలువ) వేసుకుని పారిపోయాడు.ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న? ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ ఖ్రూ.నా. కిషోర్, ఖ్రూ గారి పర్యవేక్షణలో ?? జంగారెడ్డిగూడెం ఏఎస్పీ శ్రీమతి ఆర్. సుస్మిత, IPS ఇంచార్జ్ డీఎస్పీ శ్రీ యు. రవి చంద్ర గారి ఆధ్వర్యంలోచింతలపూడి సర్కిల్ పోలీసులు, జిల్లా సైబర్ సెల్ మరియు ఐటీ కోర్ సహకారంతో విస్తృత దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడైనవడ్లమూడి ఉమా మహేశ్ (38 సం.),నివాసం: నాయుడుపేట, నెల్లూరు జిల్లా వారిని 28.01.2026 న అరెస్ట్ చేసి, చోరీకి గురైన మొత్తం బంగారాన్ని పూర్తిగా రికవరీ చేశారు.స్వాధీనం చేసుకున్న వస్తువులు: 4.484 కిలోల బంగారు ఆభరణాలు (రూ.7 కోట్ల విలువ) మొబైల్ ఫోన్ పచ్చరంగు షోల్డర్ బ్యాగ్ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## నారా లోకేష్ ముఖాముఖి కార్యక్రమం

### -పార్టీ బలోపేతానికి కీలక అడుగు-రూరల్ కో-కో ఆర్డినేటర్ కటకం శెట్టి బాబీ పిలుపు




**కాకినాడ, జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో ఈనెల 3వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ముఖాముఖి కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపనుందని కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కటకంశెట్టి బాబీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన రూరల్ నియోజకవర్గ నాయకులతో కలిసి ముఖాముఖి కార్యక్రమం కోసం ఏర్పాటు చేస్తున్న సభావేదిక పనులను పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు, నాయకులకు తగిన సూచనలు ఇచ్చారు. ముఖాముఖి కార్యక్రమం పార్టీకి వెన్నెముక నారా లోకేష్ నిర్వహిస్తున్న ముఖాముఖి కార్యక్రమాలు పార్టీ నాయకులు, కార్యకర్తలతో నేరుగా సంభాషించేందుకు, వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు, స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా వినేందుకు ఉపయోగపడుతున్నాయని బాబీ పేర్కొన్నారు. ఇది కేవలం సమావేశం మాత్రమే కాకుండా, పార్టీ--కార్యకర్తల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే వేదికగా మారుతోందని ఆయన తెలిపారు. కార్యకర్తల పాత్రకు ప్రాధాన్యంగ్రాస్?రూట్ స్థాయిలో పనిచేస్తున్న కార్యకర్తల కష్టాలు, ఆశలు, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే ఉద్దేశంతోనే ఈ ముఖాముఖి కార్యక్రమాలను లోకేష్ నిర్వహిస్తున్నారని బాబీ వివరించారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని, అందుకే వారికి నాయకత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. షెడ్యూల్?కు కట్టుబడి హాజరు కావాలినారా లోకేష్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నిర్ణీత సమయానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని కటకంశెట్టి బాబీ విజ్ఞప్తి చేశారు. ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో పార్టీ బలాన్ని మరింత పెంచే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ అంతర్గత సమన్వయం బలపడటంతో పాటు, రాబోయే రాజకీయ పరిణామాలకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉన్నదనే సంకేతం స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## శేరేపాలెం పాతూరు వైసిపి ఇంచార్జిగా సాధనాల



**మొగల్తూరు, జనవరి 28 (తెలుగురాష్ట్రం విలేకరి):** శేరుపాలెం పాతూరుకు వైసీపీ పార్టీ ఇన్చార్జిగా సాధనాల నాగరాజును నియమించారు. ఆయన మండల ఉపాధ్యక్షుడు కూడా. ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నర్సాపురం నియోజకవర్గం ఇంచార్జి ముదునూరి ప్రసాద్ రాజు నాపై నమ్మకంతో రెండు పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామములో, మండలంలో ప్రజలు, కార్యకర్తలను కలుపుకొని వెళ్లి పార్టీని ముందుకి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తానన్నారు. మంగళవారం రాత్రి శేరేపాలెంలో వైసిపి పార్టీ సమావేశం నిర్వహించారు. వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి దొరబాబు (బాబి), వైసిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఇన్చార్జి సాధనాల నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేవు నారాయణమూర్తి, పాల రాంబాబు, రేపు రాంబాబు, మొగల్తూరు మండల యూత్ అధ్యక్షుడు యోగి రాజేష్, కోలాబత్తుల రవికుమార్, తన్నేటి గిరి, కడలి ఏసు శైలు, పడవల సత్యనారాయణ, డాక్టర్ చిన్న బాజీ, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పశుపోషణపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### -జనసేన నేత కట్టుబోయిన




**తాడేపల్లిగూడెం, జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పశు పోషణపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని జనసేన నాయకులు కట్టుబోయిన కృష్ణ ప్రసాద్ అన్నారు. పెంటపాడు మండలంలోని జట్లపాలెంలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని జనసేన నాయకులు కట్టుబోయిన కృష్ణప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతాకాలంలో పశువులకు అనేక వ్యాధులు వస్తాయని, వాటి ఎడల పశు పోషకులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఆర్. కోటిలింగరాజు, తాడేపల్లిగూడెం డిడి డాక్టర్ ఎల్.కె. సుధాకర్ మాట్లాడుతూ ఒక పాడి పశువు ఎకరం పొలంతో సమానమని అన్నారు. రాష్ట్రంలో పార్టీ పరిశ్రమలు పెరుగుతున్నాయని అన్నారు. శిబిరంలో తాడేపల్లిగూడెం ఎవిహెచ్ డాక్టర్ పి.సురేష్, డాక్టర్ సిహెచ్ మౌనిక, డాక్టర్ బి. క్రాంతి పశువులకు వైద్య సేవలందించాడు. 60 పశువులకు పలు రకాల చికిత్సలు, 152 పశువులకు నట్టల నివారణ మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జట్లపాలెం, కోరుమిల్లి పశు వైద్యశాలల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో భారీ స్థాయిలో వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశం



**తాడేపల్లిగూడెం, జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలోని మాగంటి ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రులు కారూమూరి నాగేశ్వరరావు, తానేటి వనిత, చెరుకువాడ శ్రీరంగనాథరాజు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, మాజీ ఎమ్మెల్యేలు పుప్పాల వాసుబాబు, పార్టీ రాష్ట్ర యువజన విభాగం అద్యకులు జక్కంపూడి రాజా, మాజీ ఎంపీ చింతా అనురాధలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుతగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ పార్టీ ఓడిపోయిన రెండు సంవత్సరాల నుండి కూడా పూర్తి ప్రక్షాళన జరుగుతుందన్నారు. కార్యకర్తల్లో నూతన ఉత్తేజం కనబడుతుందని అన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డికి జరిగిన అన్యాయానికి అన్నగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వెంటనే మనమంతా ఉన్నామని అన్నారు. అధికారం ఉన్న లేకపోయినా జగన్మోహన్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతున్నారని గుర్తు చేశారు. పార్టీ కోసం ఎంతోకలంగా కష్టపడుతున్న ప్రతి ఒక్కరిని వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుర్తిస్తున్నారని, అదే విధంగా వాళ్ళని ముందుకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా పరిపాలన చేసి ప్రజల గుండెల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక చెరగని ముద్ర వేసుకున్నామని గుర్తు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త కష్టపడాలని పార్టీ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం అనేక అబద్ధాలు చెప్పి, అనేక మోసాలు చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. గత ఇంచార్జ్ కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విజయవంతం చేశారని, అలాగే ఇక నుండి వడ్డీ రఘురాం నాయుడుకి సపోర్ట్ చేస్తూ పార్టీని మరింత బాగా ప్రతం చేయాలని వైఎస్ఆర్సిపి శ్రేణులను కోరారు. మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే శ్రీధర్ ఒక ఒంటరి మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడడం అత్యంత దారుణమన్నారు. ప్రజా ప్రతినిధులు దగ్గరే రక్షణ లేకపోవడం అవమానకరమన్నారు. తిరుపతి లడ్డూలో ఆవు కొవ్వు, పందికొవ్వు, చేప కొవ్వులను కలిపారంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు సైతం మొట్టికాయలు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎంతో దారుణమైన అబద్ధాలు ఆడి ఆఖరికి ఆ భగవంతుడుని కూడా అవమానించారన్నారు. మోసపూరిత హామీలు చేసి ప్రజలని మోసం చేశారన్నారు. దీనికి చంద్రబాబు, పవన్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మాజీ హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ వైసీపీ మాజీ ప్రజాప్రతినిధులు, సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేస్తుందన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వైసీపీ నాయకులపై కక్ష సాధింపులకు వినియోగిస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను నెరవేర్చకుండా నెరవేర్చినట్లు సక్సెస్ మీట్ లు పెట్టడం విడ్డూరమన్నారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు మాట్లాడుతూ కూటమి పాలన రెండేళ్లు పూర్తి కాకుండానే వారికి రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే భయం కూటమిని వెంటాడుతుందన్నారు. వైఎస్ఆర్సీపి కి మంచి క్యాడర్ ఉంది, శ్రేణులు ప్రజలతో మమేకమై ఉండాలన్నారు. కేడర్ ను పట్టించుకోకపోవడం వల్ల మా వాడు ఓడిపోతాడనే మాట వచ్చిందని వ్యాఖ్యానించారు. నాడు జగన్ పాలనలోనూ నేటి కూటమి పాలనలోనూ కేడర్ నుంచి వినిపిస్తున్న మాట ఇదే అని తెలిపారు. రాజకీయాల్లో ఒకరినొకరు దూషించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటమి చెందిన కూడా మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలో ఎక్కడా కూడా అధైర్యం లేదన్నారు. మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పరిపాలన అందించారు. కాబట్టే ప్రతీ కార్యకర్త నిరంతరం ప్రజల్లో ధైర్యంగా తిరుగుతున్నారన్నారు. ఈ రోజు ఈ ఆత్మీయ సమావేశానికి వేల సంఖ్యలో కార్యకర్తలు హాజరు అవుతున్నారంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత పటిష్టంగా ఉందో తెలుస్తోందన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ అంటూ గ్రామంలో ఎన్నో సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత మనదన్నారు. ఎన్నో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఈ కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తయిన ఇంత వరకు ఏం హామీలు నెరవేర్చారో సమాధానం చెప్పవలసిన అవసరం ఉందన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు కూడా అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ఈ సమావేశాన్ని చూసి తాడేపల్లిగూడెం నియోజకవర్గ కూటమి గుండెల్లో గుబులు పుడుతుందన్నారు. తాడేపల్లిగూడెం నియోజవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వర్గాలు ఏమీ లేవని ఉన్నది ఒకటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గమన్నారు. పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్త తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ అని అన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేస్తామని, వచ్చే ఎన్నికల్లో తాడేపల్లిగూడెం నియోజవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరేస్తామన్నారు. మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ సలహాలు సూచనలు తీసుకుని తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. మళ్లీ తిరిగి తాడేపల్లిగూడెంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తామన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం తథ్యం అని తెలిపారు. ఈ సమావేశానికి పెద్దఎత్తున వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు.



## మేము సైతం సంస్థ ఔదార్యంతో జిజిహెచ్ కు 100 పరుపులు అందజేత



**కాకినాడ, జనవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** జిల్లా ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రికి (జిజిహెచ్) సుమారు రూ.2 లక్షల విలువైన 100 పరుపులు (మెట్రస్?లు) విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుగ్గన బాబ్జి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్?కు పరుపులను అధికారికంగా అందజేయగా ఆసుపత్రి అధికారులు, వైద్యులు, సిబ్బంది సేవా సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల మెరుగుదలలో ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా దుగ్గన బాబ్జి మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రితో తనకు ఉన్న 20 ఏళ్ల అనుబంధమే ఈ సేవా కార్యక్రమాలకు ప్రేరణగా మారిందని వెల్లడించారు. లారీ డ్రైవర్లు తరచూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడి ఈ ఆసుపత్రికి వచ్చేవారని, ప్రాణాపాయం నుంచి బయటపడి, కొత్త జీవితాన్ని పొందిన ఎన్నో సంఘటనలకు జిజిహెచ్ సాక్ష్యంగా నిలుస్తోందని తెలిపారు. అటువంటి ఆసుపత్రికి ఏదైనా సాయం చేయాలనే ఆలోచన ఎప్పుడూ మనసులో ఉండేదని ఆయన భావోద్వేగంగా చెప్పారు. మేము సైతం సేవను వ్యవస్థబద్ధంగా కొనసాగించాలనే సంకల్పంవ్యక్తిగత సేవను మించి, సేవను వ్యవస్థబద్ధంగా కొనసాగించాలనే ఉద్దేశంతోనే మేము సైతం సేవా సంస్థను ఏర్పాటు చేసినట్లు దుగ్గన బాబ్జి తెలిపారు. సాయం ఒక రోజు జరిగి ఆగిపోకూడదని, పేద ప్రజలకు నిరంతరం వైద్య సహాయం అందాలన్నదే మేము సైతం సంస్థ ముఖ్య లక్ష్యమన్నారు. అందుకోసం ఇద్దరు పి.ఆర్.ఓల ద్వారా ఆసుపత్రిలో పేద రోగులకు అవసరమైన సహాయం అందేలా రోజువారీ చర్యలు చేపడుతున్నామని వివరించారు. మేముసైతం సేవా సంస్థ బలానికి కారణం తమతో కలిసి నడిచే సభ్యులేనని దుగ్గన బాబ్జి స్పష్టం చేశారు. తమ సంస్థలో ప్రముఖులు, ఉన్నత ఉద్యోగులు, వైద్యులు, సమాజ అభివృద్ధిని ఆకాంక్షించే మానవతావాదులు సభ్యులుగా ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వారి సహకారంతోనే ఇటువంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామ ని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకల కొరత, పాత పరుపుల సమస్యలు పేద రోగులకు ఇబ్బందిగా మారుతున్న నేపథ్యంలో కొత్త పరుపుల విరాళం రోగులకు ఉపశమనంగా నిలుస్తుందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమం ద్వారా రోగులకు మాత్రమే కాకుండా, ప్రభుత్వ వైద్య వ్యవస్థపై సమాజంలో నమ్మకం పెరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమైంది. లాభాపేక్ష లేకుండా, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడమే తమ లక్ష్యమని దుగ్గన బాబ్జి స్పష్టం చేస్తూ, భవిష్యత్తులో కూడా జిజిహెచ్ కు అవసరమైన సహాయం అందించేందుకు మేముసైతం సేవా సంస్థ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ మహోన్నత కార్యక్రమానికి సహకరించిన దాతలైన ప్రెసిడెంట్ డాక్టర్ చిట్ల కిరణ్ కుమార్, సెక్రటరీ కొలగాని మూర్తి, ట్రెజరర్ పుప్పాల కుమార్, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, ఆకుల చక్రధర్ రావు, కొలగాని మూర్తి, సుంకర తాతయ్య నాయుడు, సలాది మాధవ రావు, భజన సత్తి బాబు, మీసాల మాధవరావు, పుప్పాల కుమార్, వెలగా బుజ్జి, గొల్లపల్లి రాము, గాలి చిట్టబ్బాయి, గాలి పిల్లా యమ్మ, మానేపల్లి భవ్యశ్రీ, దూలం అలివేలు మంగతాయారు, చిక్కాల లక్ష్మి, పోతుల సుబ్రహ్మణ్యం, చిక్కం రామచంద్రరావు, అభిరుచి శ్రీను, కొండమూరి గంగాధర్, సానా నాగేశ్వరరావు, డాక్టర్ రాజ్ కుమార్ లను జిజిహెచ్ సుపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి చేతుల మీదుగా ఘనంగా సత్కారం చేశారు. ఈ సేవా స్ఫూర్తికి కీలక భూమిక పోషించిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుగ్గన బాబ్జికి ప్రశంసా పత్రం అందజేశారు.



తెలుగురాష్ట్రం దినపత్రిక



SPORTS NEWS

https://epaper.teluguraastram.com




# ఓటమికి సాకులా లేక నిజంగానే అన్యాయం జరిగిందా బంగ్లాదేశ్ ఆరోపణల వెనుక అసలు కథ



**అండర్-19 ప్రపంచకప్ 2026 నుంచి బంగ్లాదేశ్ నిష్క్రమణ ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. సూపర్ సిక్స్ దశలో ఇంగ్లాండ్ చేతిలో ఘోర పరాజయం పాలైన తర్వాత, బంగ్లాదేశ్ తన వైఫల్యానికి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ రూపొందించిన షెడ్యూల్ కారణమని ఆరోపించింది.**

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకి, ఐసీసీకి మధ్య ప్రస్తుతం పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉంది. ఇప్పటికే టీ20 వరల్డ్ కప్ 2026 కోసం భారత్‌కు రావడానికి నిరాకరించి టోర్నీ నుంచే తప్పుకున్న బంగ్లాదేశ్, ఇప్పుడు అండర్-19 ప్రపంచకప్‌లో కూడా ఐసీసీపై విమర్శలు గుప్పించింది. సోమవారం జరిగిన సూపర్ సిక్స్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించిన అనంతరం బంగ్లాదేశ్ గేమ్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ హబీబుల్ బషర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

హబీబుల్ బషర్ మాట్లాడుతూ.. టోర్నీ ఆరంభం నుంచి బంగ్లాదేశ్ జట్టు విపరీతమైన ప్రయాణాలు చేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐసీసీ నిబంధనల ప్రకారం జట్లు అంతర్గత ప్రయాణాలకు విమానాలు వాడకూడదని, కేవలం బస్సుల్లోనే వెళ్లాలని సూచించింది. "భారత్‌తో మ్యాచ్‌కు ముందు మా కుర్రాళ్లు అలసిపోకూడదని బంగ్లాదేశ్ బోర్డు సొంత ఖర్చుతో విమాన ప్రయాణం ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఐసీసీ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం మేము వార్మప్ మ్యాచ్‌ల కోసం మాస్వింగో వెళ్ళాలి, మళ్ళీ బులవాయోకు రావాలి. ఇలా వెనక్కి ముందుకి తిరగడంతో ఆటగాళ్ళు తీవ్రంగా అలసిపోయారు" అని ఆయన పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ ఆరోపణల ప్రకారం.. ఇతర పెద్ద జట్లకు ఐసీసీ వెసులుబాటు కల్పించిందని తెలుస్తోంది. భారత జట్టు తన గ్రూప్ మ్యాచ్‌లు, ప్రాక్టీస్ మ్యాచ్‌లు అన్నీ ఒకే వేదికలో ఆడింది. అలాగే ఆస్ట్రేలియా తన మ్యాచ్‌లన్నీ నమీబియాలోని విండ్‌హోక్‌లోనే ముగించుకుని, కేవలం సూపర్ సిక్స్ కోసం హరారేకు వచ్చింది. పాకిస్థాన్ కూడా ఇలాగే పరిమితమైన ప్రయాణాలు చేసింది. కానీ బంగ్లాదేశ్ మాత్రం జింబాబ్వేలోని వేర్వేరు నగరాల మధ్య నిరంతరం ప్రయాణించాల్సి వచ్చిందని బషర్ వాపోయారు. దీనివల్ల ప్రాక్టీస్‌కు సమయం దొరకలేదని, ఆటగాళ్లలో ఏకాగ్రత తగ్గిందని ఆయన వాదిస్తున్నారు.

వరల్డ్ కప్ ప్రారంభానికి ముందే షెడ్యూల్ మార్చమని కోరినప్పటికీ ఐసీసీ వినలేదని బంగ్లాదేశ్ ఆరోపిస్తోంది. ఇప్పటికే సీనియర్ టీ20 వరల్డ్ కప్ విషయంలో బంగ్లాదేశ్‌ను ఐసీసీ స్కాట్లాండ్‌తో రీప్లేస్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అండర్-19 జట్టు కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో ఐసీసీ, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఓటమికి సాకులు వెతుక్కుంటున్నారని కొందరు విమర్శిస్తుంటే, చిన్న జట్లకు ఐసీసీ షెడ్యూల్‌లో ప్రాధాన్యత ఇవ్వడం లేదని మరికొందరు మద్దతు తెలుపుతున్నారు. ఏదేమైనా ఈ ప్రయాణాల వివాదం ఇప్పుడు ప్రపంచ క్రికెట్‌లో చర్చనీయాంశంగా మారింది.

## భయమైతే రాకండి.. వచ్చి తన్నులు తినడం అవసరమా..

# పీసీబీ చైర్మన్ బెదిరింపులపై భారత్ ఫైర్



**టీ20 వరల్డ్ కప్ 2026 ముంగిట భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య క్రికెట్ యుద్ధం ముదురుతోంది. ఒకవైపు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ "మేము వరల్డ్ కప్ నుంచి తప్పుకుంటాం" అని బెదిరింపులకు దిగుతుంటే, దానికి టీమిండియా మాజీ దిగ్గజం క్రిష్ణమాచారి శ్రీకాంత్ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు.**

టీ20 వరల్డ్ కప్ 2026 వేదికగా భారత్, శ్రీలంక జరగనున్న సంగతి తెలిసిందే. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా బంగ్లాదేశ్ ఈ టోర్నీ నుంచి తప్పుకోవడంతో, దానికి మద్దతుగా పాకిస్థాన్ కూడా భారత్‌లో ఆడేందుకు విముఖత చూపుతోంది. పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అనుమతి ఇస్తేనే భారత్‌కు వెళ్తామని, లేదంటే టోర్నీని బహిష్కరిస్తామని సంకేతాలు ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై టీమిండియా మాజీ సెలెక్టర్, 1983 వరల్డ్ కప్ హీరో క్రిష్ణమాచారి శ్రీకాంత్ ఘాటుగా స్పందించారు.

తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన శ్రీకాంత్.. పాకిస్థాన్ ఆటతీరును, వారి బోర్డు తీరును ఏకిపారేశారు. "ప్రస్తుతం టీమిండియా ఆడుతున్న విధ్వంసకర బ్యాటింగ్‌ను చూసి పాకిస్థాన్ భయపడుతోంది. గత మ్యాచ్‌ల్లో కేవలం 10 ఓవర్లలోనే 150 పరుగులు బాదుతున్నారు. ఇలాంటి పవర్ హిట్టింగ్‌ను నేను ఎప్పుడూ చూడలేదు. కొలంబోలో మనోళ్లు సిక్స్ కొడితే అది నేరుగా చెన్నైలో పడాలి.. అంతలా కొడుతున్నారు. మీకు అంత భయం వేస్తుంటే రాకండి, ఎవరూ మిమ్మల్ని బలవంతం చేయడం లేదు. వస్తే మాత్రం టీమిండియా చేతిలో దారుణంగా ఓడిపోవడం ఖాయం" అని ఎద్దేవా చేశారు.

మరోవైపు పాకిస్థాన్ బోర్డు ద్వంద్వ వైఖరిపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు టోర్నీ నుంచి తప్పుకుంటామని నఖ్వీ స్టేట్‌మెంట్లు ఇస్తుంటే, మరోవైపు పీసీబీ హడావిడిగా వరల్డ్ కప్ కోసం పాకిస్థాన్ జట్టును ప్రకటించింది. అయితే ఈ స్క్వాడ్ ప్రకటించినా కూడా ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చే వరకు ఇండియాకు వెళ్లడంపై స్పష్టత లేదని మేనేజ్మెంట్ చెబుతోంది. అంటే పాకిస్థాన్ కేవలం భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకే ఇలాంటి మైండ్ గేమ్ ఆడుతోందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రస్తుతం పాకిస్థాన్ ప్రభుత్వం, పీసీబీ చైర్మన్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ పాకిస్థాన్ నిజంగానే రాకపోతే ఐసీసీ నుంచి భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే శ్రీకాంత్ వంటి మాజీలు మాత్రం పాక్ బెదిరింపులను అస్సలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని, టీమిండియా తన విశ్వరూపాన్ని మైదానంలో చూపిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సింపుల్ ల్యాంగ్వేజీలో చెప్పాలంటే.. "ఆట చేతకాక, ఓడిపోతామనే భయంతోనే పాక్ ఇలాంటి సాకులు వెతుకుతోంది" అన్నదే శ్రీకాంత్ మాటల సారాంశం.

# వరల్డ్ కప్ 2024 ఫైనల్ రిపీట్..

## వార్మప్ మ్యాచ్‌లో ప్రొటీస్ ప్రతీకారం తీర్చుకుంటుందా



**టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలవడానికి సమయం దగ్గర పడింది. ఈ మెగా టోర్నీకి ముందు టీమిండియా తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 7 నుంచి అధికారికంగా టోర్నమెంట్ ప్రారంభం కానుండగా, దానికి ముందు అన్ని జట్లు వార్మప్ మ్యాచ్‌లలో తలపడనున్నాయి. ఇందులో భాగంగా భారత జట్టు తన ఏకైక వార్మప్ మ్యాచ్‌ను పటిష్టమైన సౌత్ ఆఫ్రికాతో ఆడనుంది. 2024 వరల్డ్ కప్ ఫైనల్ ప్రత్యర్థుల మధ్య జరగనున్న ఈ పోరు అభిమానుల్లో అప్పుడే ఆసక్తిని రేకెత్తిస్తోంది.**

టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా భారత క్రికెట్ జట్టు తన వ్యూహాలకు పదును పెడుతోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా, ఫిబ్రవరి 4న నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో సౌతాఫ్రికాతో తలపడనుంది. గతేడాది జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో ఈ రెండు జట్లు తలపడగా, భారత్ విజయం సాధించి ట్రోఫీని గెలుచుకుంది. ఇప్పుడు మళ్లీ అదే ప్రత్యర్థితో వార్మప్ మ్యాచ్ జరుగుతుండటంతో ప్రాక్టీస్ మ్యాచ్ అయినప్పటికీ దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కానుంది.

ఈ మెగా టోర్నమెంట్ ఫిబ్రవరి 7 నుంచి అధికారికంగా ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్, నెదర్లాండ్స్ జట్లు తలపడతాయి. విశేషమేమిటంటే.. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్లు ఎలాంటి అధికారిక వార్మప్ మ్యాచ్‌లు ఆడటం లేదు. అవి నేరుగా ద్వైపాక్షిక సిరీస్‌ల ద్వారా ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించుకున్నాయి. మరోవైపు పాకిస్థాన్ కూడా ఒకే ఒక వార్మప్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 4న ఐర్లాండ్‌తో కొలంబో వేదికగా ఆడనుంది. బంగ్లాదేశ్ స్థానంలో వచ్చిన స్కాట్లాండ్ జట్టు మాత్రం రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడబోతోంది.

భారత ప్రధాన జట్టుతో పాటు, ఇండియా-ఏ జట్టు కూడా ఈ ప్రాక్టీస్ సెషన్లలో భాగం కానుంది. దేశవాళీ, యువ ఆటగాళ్లకు అంతర్జాతీయ జట్లతో తలపడే అవకాశం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 2న నవీ ముంబైలో ఇండియా-ఏ, యూఎస్ఏ జట్లు తలపడనుండగా, ఫిబ్రవరి 6న బెంగళూరులో నమీబియాతో ఇండియా-ఏ తలపడనుంది. ఈ మ్యాచ్‌లు యువ ఆటగాళ్లకు తమ టాలెంట్‌ను నిరూపించుకోవడానికి ఒక మంచి వేదికగా నిలవనున్నాయి.

ప్రధాన వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్ (ముఖ్యమైనవి):

ఫిబ్రవరి 2: ఇండియా ఎ జం యుఎస్ఎ (నవి ముంబై)

ఫిబ్రవరి 6: ఇండియా ఎ జం నమీబియా (బెంగళూరు)

టి20 ప్రపంచ కప్ 2026 కోసం వార్మప్ మ్యాచ్‌ల పూర్తి షెడ్యూల్

ఫిబ్రవరి 2: ఆఫ్ఘనిస్తాన్ జం స్కాట్లాండ్ (బెంగళూరు), మధ్యాహ్నం 3 గంటలు

ఫిబ్రవరి 2: ఇండియా ఎ జం యుఎస్ఎ (నవి ముంబై), సాయంత్రం 5 గంటలు

ఫిబ్రవరి 2: కెనడా జం ఇటలీ (చెన్నై), సాయంత్రం 7 గంటలు

ఫిబ్రవరి 3: శ్రీలంక ఎ జం ఒమన్ (కొలంబో), మధ్యాహ్నం 1 గంట

ఫిబ్రవరి 3: నెదర్లాండ్స్ జం జింబాబ్వే (కొలంబో), మధ్యాహ్నం 3 గంటలు

ఫిబ్రవరి 3: నేపాల్ జం యుఎఇ (చెన్నై), సాయంత్రం 5 గంటలు

ఫిబ్రవరి 4: నమీబియా జం స్కాట్లాండ్ (బెంగళూరు), మధ్యాహ్నం 1 గంట

ఫిబ్రవరి 4: ఆఫ్ఘనిస్తాన్ జం వెస్టిండీస్ (బెంగళూరు), మధ్యాహ్నం 3 గంటలు

ఫిబ్రవరి 4: ఐర్లాండ్ జం పాకిస్తాన్ (కొలంబో), సాయంత్రం 5 గంటలు

ఫిబ్రవరి 4: ఇండియా జం దక్షిణాఫ్రికా (నవి ముంబై), సాయంత్రం 7 గంటలు

ఫిబ్రవరి 5: ఒమన్ జం జింబాబ్వే (కొలంబో), మధ్యాహ్నం 1 గంట

ఫిబ్రవరి 5: కెనడా జం. నేపాల్ (చెన్నై), మధ్యాహ్నం 3 గంటలకు

ఫిబ్రవరి 5: న్యూజిలాండ్ జం. ఖూూ (నవీ ముంబై), సాయంత్రం 5 గంటలకు

ఫిబ్రవరి 6: ఇటలీ జం. ఖూజు (చెన్నై), మధ్యాహ్నం 3 గంటలకు

ఫిబ్రవరి 6: ఇండియా ూ జం. నమీబియా (బెంగళూరు) సాయంత్రం 5 గంటలకు

ఈ వార్మప్ మ్యాచ్‌లన్నీ కూడా స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లేదా జియో సినిమా/హాట్‌స్టార్ యాప్‌లలో లైవ్ స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది.

## అభిషేక్ శర్మ మరో గోల్డెన్ డక్



న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్?లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మకు మొదటి బంతికే గోల్డెన్ డక్?గా ఔటయ్యాడు. విశాఖపట్నంలో జరిగిన ఈ మ్యాచ్?లో, న్యూజిలాండ్ బౌలర్ మాట్ హెన్రీ బౌలింగ్?లో క్యాచ్ అవుతూ శర్మ ఔటయ్యాడు. ఈ గోల్డెన్ డక్, ఈ సిరీస్?లో అతని రెండవ గోల్డెన్ డక్ కావడం గమనార్హం. అభిషేక్ శర్మ ఇప్పుడు అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికే ఔటైన భారత ఓపెనర్ల జాబితాలో చేరాడు. ఈ జాబితాలో కేఎల్ రాహుల్, పృథ్వీ షా, రోహిత్ శర్మ, సంజు శాంసన్ వంటి ప్రముఖ బ్యాట్స్?మెన్?లు కూడా ఉన్నాయి. ఇది అతని కెరియర్?లో ఒక చిన్న, కానీ గుర్తుండిపోయే మైలురాయి, ఎందుకంటే ఈ లిస్ట్?లో ఉండటం ప్రతి ఓపెనర్?కు ఒక ప్రత్యేక గుర్తింపు. అదేవిధంగా, టీ20ల్లో అత్యధిక గోల్డెన్ డక్?లను సాధించిన భారత ఓపెనర్ల జాబితాలోనూ అభిషేక్ శర్మ రెండు గోల్డెన్ డక్?లతో చేరాడు. ఈ ఫలితంతో అతను కెరియర్?లో కొద్దిగా ఒత్తిడి ఎదుర్కొన్నప్పటికీ, అభిమానులు మరియు క్రికెట్ విశ్లేషకులు దీన్ని అనుభవంలో భాగంగా చూస్తున్నారు. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటింగ్ విభాగం మొదటి ఓవర్లలో మంచి స్టార్టు ఇవ్వలేకపోవడం, సమయానికి కీలక వికెట్లు కోల్పోవడం కారణంగా జట్టు పరిగణనలో తక్కువ స్కోరు సాధించింది. అభిషేక్ శర్మ ఇలాంటి పరిస్థితుల్లో తన క్షమతను, నెక్స్ట్ మ్యాచ్?లలో ప్రతిభను ప్రదర్శించడం అవసరం.క్రికెట్ విశ్లేషకులు ఇప్పుడు భారత ఓపెనర్ల ఫార్మ్ మరియు తదుపరి మ్యాచ్?లలో ప్రదర్శనపై అంచనాలు వేస్తున్నారు.

## సిక్స్‌లతో హోరెత్తించిన దూబె



న్యూజిలాండ్‌తో జరుగుతున్న నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత బ్యాటర్ శివమ్ దూబె తన దూకుడుతో క్రికెట్ అభిమానులను ఉల్లాసపరిచాడు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన దూబె తరతరా సిక్స్?లతో జట్టు కోసం రన్స్ అందిస్తూ 3వ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీను నమోదు చేశాడు. అతని ఇన్నింగ్స్?లో మొత్తం 6 సిక్స్?లు, 2 ఫోర్లు ఉన్నాయి. ఈ మ్యాచ్?లో భారత్ ఓటమికి దారి తీసే పరిస్థితుల మధ్య కూడా దూబె దూకుడుగా ఆడుతూ టీమ్?కు మంచి స్కోరింగ్ స్టార్ట్ అందించాడు. న్యూజిలాండ్ బౌలింగ్?లో వికెట్లు పడుతున్నా, దూబె అడ్డగలవిధంగా రన్నులు సృష్టించాడు. ప్రస్తుతానికి భారత్ 14 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 134 పరుగులు చేసింది. క్రీజులో శివమ్ దూబె (54లి) మరియు హర్షిత్ రాణా (4లి) ఉన్నారు. భారత బ్యాటింగ్?లో శివమ్ దూబె ప్రదర్శన, తన ఫాస్ట్ హాఫ్ సెంచరీ ద్వారా జట్టు ఉత్సాహాన్ని పెంచింది. న్యూజిలాండ్ బౌలర్లు రన్ రేట్ పెంచే ప్రయత్నం చేస్తూ, కొన్ని కీలక వికెట్లు తీసినా, దూబె స్థిరంగా రన్లు సృష్టించాడు. ఈ ఇన్నింగ్స్ భారత బాట్?స్మెన్లకు ప్రేరణగా నిలుస్తోంది, చివరి ఓవర్లలో జట్టు కోసం భారీ స్కోరు సృష్టించేందుకు అవకాశాలు కొనసాగుతున్నాయి. క్రీడాభిమానులు ఇప్పుడు భారత జట్టు న్యూజిలాండ్‌పై మ్యాచ్ గెలిచే అవకాశంను ఆసక్తిగా వేచిచూస్తున్నారు. శివమ్ దూబె ప్రదర్శనపై సోషల్ మీడియా లో రియాక్షన్లు వెల్లువెత్తాయి, అతని ఫాస్ట్ హాఫ్ సెంచరీ క్రికెట్ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు.

# న్యూజిలాండ్ భారత్‌పై విజయం



విశాఖపట్నంలో జరిగిన 4వ టీ20 మ్యాచ్?లో న్యూజిలాండ్ జట్టు భారత్?ను ఓడించింది. 216 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్?కు దిగిన భారత జట్టు 18.4 ఓవర్లలో 165 పరుగులకే ఆలౌట్ అయింది. భారత జట్టు కోసం శివమ్ దూబె 65 పరుగులు చేసి యథాశక్తి ప్రయత్నించినప్పటికీ, అతని ఔటైన తర్వాత జట్టు గెలుపు దిశలో కొనసాగలేకపోయింది. న్యూజిలాండ్ బౌలర్లలో శాంట్నర్ 3 వికెట్లు తీశాడు, మరోవైపు సోధీ మరియు డఫ్ఫీ ఇద్దరూ 2--2 వికెట్లు తీశారు. న్యూజిలాండ్ బౌలింగ్ స్ట్రాటజీ భారత బ్యాటింగ్ రైటప్?ను సమర్థవంతంగా నియంత్రించింది. ఈ మ్యాచ్?లో భారత జట్టు విఫలమవ్వడానికి ప్రధాన కారణం మధ్య మరియు చివరి ఓవర్లలో పరుగుల లేమిగా చెప్పవచ్చు. న్యూజిలాండ్ విజయం 5 మ్యాచ్ సిరీస్?లో తుది స్కోరింగ్?లో సమానత లేకుండా భారత్?పై ఆధిపత్యాన్ని చాటింది. భారత్ బౌలింగ్ విభాగంలో కొన్ని మంచి ప్రయత్నాలు గమనించబడినప్పటికీ, న్యూజిలాండ్ బ్యాట్స్?మెన్ స్టేబుల్?గా ఉండి సమయానికి ఎక్కువ పరుగులు చేసేందుకు అవకాశం పొందారు. ఈ మ్యాచ్ ఫలితం భారత జట్టు కోసం ఆత్మవిశ్వాసానికి పెద్ద షాక్?గా నిలిచింది. కోచ్ మరియు ఆటగాళ్లకు ఈ నెగటివ్ ఫలితం తరువాతి మ్యాచ్?లలో ప్రదర్శనలో మార్పు అవసరాన్ని సూచిస్తుంది.క్రీడాభిమానులు ఇప్పుడు తుది 5వ మ్యాచ్?పై అంచనాలు వేస్తూ, భారత జట్టు ఈ సిరీస్?లో మరలా సమరసత పొందుతుందా అని వేచిచూస్తున్నారు.



## ఆ బంధం నాకు ప్రమాదకరంగా అనిపించింది.. అందుకే బయటకు వచ్చేశా..

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా తన వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా ప్రేమ, బ్రేకప్?లపై చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో ప్రేమ, ఆ తర్వాత విడిపోయినట్లు వచ్చిన వార్తలపై పరోక్షంగా స్పందిస్తూ, తన జీవితంలో ఎదురైన ఓ బంధాన్ని ప్రమాదకరంగా అభివర్ణించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తమన్నా, తన జీవితంలో రెండుసార్లు తీవ్రంగా బాధపడ్డానని (హార్ట్ బ్రేక్) తెలిపారు. యుక్తవయసులో మొదటిసారి ప్రేమలో పడ్డానని, అయితే అప్పుడు కెరీర్?కు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఆ బంధం నుంచి బయటకు వచ్చానని వివరించారు. ఆ తర్వాత మరో వ్యక్తితో ప్రేమలో ఉన్నప్పటికీ, కొంతకాలానికే అతను తనకు సరైన జోడీ కాదని గ్రహించానని పేర్కొన్నారు. "అలాంటి బంధంలో కొనసాగడం నా వ్యక్తిత్వానికి, భవిష్యత్తుకు ప్రమాదకరం అనిపించింది. అందుకే ఆ రిలేషన్?షిప్?కు ముగింపు పలికాను" అని తమన్నా చెప్పడం ఇప్పుడు హాట్ టాపిక్?గా మారింది. ఆమె ప్రమాదకరం అని వ్యాఖ్యానించింది విజయ్ వర్మతో ఉన్న బంధం గురించేనని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. 'లస్ట్ స్టోరీస్ 2' వెబ్ సిరీస్ సమయంలో తమన్నా, విజయ్ వర్మల మధ్య ప్రేమ చిగురించిందని, ఆ తర్వాత పలు కార్యక్రమాల్లో కలిసి కనిపించడంతో వీరి పెళ్లి ఖాయమని ప్రచారం జరిగింది. అయితే, తమన్నా పెళ్లికి సిద్ధపడగా, విజయ్ కెరీర్?పై దృష్టి పెట్టాలనుకోవడంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి విడిపోయారని అప్పట్లో వార్తలు వచ్చాయి. తాజా వ్యాఖ్యలతో ఆ పాత ప్రచారానికి మళ్లీ బలం చేకూరింది. ప్రేమ కంటే కెరీర్, ఆత్మగౌరవమే ముఖ్యమని తమన్నా చెప్పడాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం తమన్నా తన సినిమాలపై పూర్తి దృష్టి సారించారు. గతేడాది 'ఓదెలా 2'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె, ఇప్పుడు కోలీవుడ్?లో విశాల్ హీరోగా నటిస్తున్న 'పురుషన్' (తెలుగులో 'మొగుడు') చిత్రంలో న?టిస్తున్నారు.

## ధర్మా ప్రొడక్షన్స్ నుంచి బయటకు వచ్చేసిన జాన్వీ కపూర్



బాలీవుడ్? బ్యూటీ జాన్వీ కపూర్ తీసుకున్న ఒక నిర్ణయం ఇండస్ట్రీని షాక్?కి గురిచేస్తోంది. తనను ఇండస్ట్రీకి పరిచయం చేసి, వెన్నంటి నిలిచిన స్టార్ ప్రొడ్యూసర్ కరణ్ జొహార్?కు ఆమె షాకిచ్చింది. ఆయనకు చెందిన 'ధర్మా ప్రొడక్షన్స్' టాలెంట్ మేనేజ్?మెంట్ నుంచి బయటకు వచ్చేసింది. ఇకపై సొంతంగా తన కెరీర్ నిర్ణయాలు తీసుకుంటానని జాన్వీ ఫిక్స్ అయ్యింది. ఇన్నాళ్లూ ఏ సినిమా చేయాలి, ఏ బ్రాండ్?కు ప్రచారం చేయాలి అన్నదంతా కరణ్ జొహార్ కనుసన్నల్లోనే జరిగేవి. దీంతో ఆమెపై 'నెపో కిడ్' ముద్ర బలంగా పడింది. ఆ విమర్శల నుంచి బయటపడటానికే జాన్వీ ఇప్పుడు 'కలెక్టివ్ ఆర్టిస్ట్ నెట్?వర్క్' అనే కొత్త సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. తల్లి శ్రీదేవి లాగే స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుని స్టార్?డమ్ సంపాదించాలని ఆమె గట్టిగా నిశ్చయించుకుంది. ప్రస్తుతం జాన్వీ ఫోకస్ మొత్తం సౌత్ సినిమాలపైనే ఉంది. 'దేవర'తో భారీ విజయం సాధించిన ఆమె, ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన 'పెద్ది'లో నటిస్తోంది. అంతేకాదు, అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్?లో రాబోయే భారీ ప్రాజెక్ట్?లోనూ జాన్వీ పేరు దాదాపు ఖరారైనట్లు సమాచారం. బాలీవుడ్ మేనేజ్?మెంట్?కు గుడ్?బై చెప్పి, సౌత్ ప్యాన్-ఇండియా ప్రాజెక్టులతో కెరీర్ గ్రాఫ్?ను నెక్స్ట్ లెవల్?కు తీసుకెళ్లాలని జాన్వీ వేస్తున్న స్కెచ్ చూసి ఇండస్ట్రీలో అంతా షాక్ అవుతోంది.

## వచ్చే సంక్రాంతి బరిలో అనిల్ రావిపూడి

కొన్నేళ్లుగా సంక్రాంతి పండుగ సినిమాలతో వస్తూ అలరిస్తున్న దర్శకుడు రావిపూడి వచ్చే ఏడాది సంక్రాంతికి వస్తానంటూ ప్రకటించారు. ఈ ఏడాది చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్? గారు' సినిమా పాజిటివ్? టాక్?తో బాక్సాఫీసు వద్ద భారీగా వసూళ్లు రాబడుతున్న విషయం తెలిసిందే. 2027 సంక్రాంతి రేసులో ఉండటం ఖాయమనీ, జూన్? నుంచి సినిమా షఉటింగ్? ప్రారంభిస్తామంటూ ఆయన ఇప్పటికే ప్రకటించారు. అనిల్? రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్?-వరుణ్?తేజ్? కాంబినేషన్?లో వచ్చిన ఎఫ్?2 సిరీస్? భారీ విజయాన్ని అందుకున్న విషయం విదితమే. ఈ ఏడాది మన శంకర వరప్రసాద్? గారు సినిమాలో చిరంజీవితోపాటుగా వెంకటేష్? కూడా నటించారు. గతంలో పవన్? కళ్యాణ్?-వెంకటేష్? కాంబినేషన్?లో వచ్చిన 'గోపాల గోపాల' సినిమా భారీ విజయాన్ని అందుకుంది. వచ్చే ఏడాది వీరిద్దరి జోడీతో సినిమా చేయొచ్చనే ఆలోచనలో అనిల్? రావిపూడి ఉన్నట్లుగా సమాచారం. కథను త్వరలో విశాఖపట్టణం పరిసరాల్లో ఉండి తయారు చేయనున్నట్టు వెల్లడించారు.



## ఫిబ్రవరి 20న 'హే భగవాన్?'

సుహాస్? నటిస్తోన్న తాజా చిత్రం 'హే భగవాన్?'. త్రిశూల్? విజనరీ స్టూడియోస్? పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గోపి అచ్చర దర్శకత్వం వహించారు. శివాని నగరం కథానాయికగా నరేశ్?, సుదర్శన్?, స్రవంతి చొక్కారపు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. షఉటింగ్? పూర్తి చేసుకున్న ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మేకర్స్? బుధవారం సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ టీజర్? విడుదల చేశారు. ఈ చిత్రం ఫిబ్రవరి 20న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లకు రానుంది.




## శ్రుతి హాసన్ పుట్టినరోజు వేడుకలు



ఎఅతీష్ట కథానాయిక శ్రుతిహాసన్? తన పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లోని సినీ ఇండిస్ట్రీల్లో సత్తా చాటిన ఆమె బాలీవుడ్?లోనూ తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కమల్?హాసన్? కుమార్తె అయిన శ్రుతిహాసన్?కు టాలీవుడ్?, కోలీవుడ్?, బాలీవుడ్?కు చెందిన పలువురు సినీ నటులు, దర్శకులు, నిర్మాతలు, అభిమానులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శిల్పా శెట్టి రెస్టారెంట్‌లో ప్రారంభ ఆఫర్... పోటెత్తిన జనాలు!

బాలీవుడ్ నటి శిల్పా శెట్టి సహ యజమానిగా ఉన్న కొత్త రెస్టారెంట్ 'అమ్మకాయి' వద్ద భారీ రద్దీ నెలకొంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉచితంగా టిఫిన్ అందిస్తామని ప్రకటించడంతో, ముంబైలోని బాంద్రాలో ఉన్న ఈ రెస్టారెంట్ ముందు ప్రజలు బారులు తీరారు. ఈ ఘటన సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. వివరాల్లోకి వెళితే, జనవరి 26న రిపబ్లిక్ డేను పురస్కరించుకుని, లాంచింగ్ ఆఫర్ ప్రకటించారు. ఉదయం 9:30 నుంచి 11:30 గంటల వరకు ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ పద్ధతిలో ఉచితంగా దోసె, ఇడ్లీ వంటి దక్షిణ భారతీయ వంటకాలను అందిస్తామని తెలిపారు. అయితే, ఈ ఆఫర్ కోసం ఉదయం 7 గంటల నుంచే వందలాది మంది క్యూలో నిలబడ్డారు. ఊహించని రద్దీ కారణంగా ఆఫర్ సమయాన్ని మధ్యాహ్నం 1 గంట వరకు పొడిగించినప్పటికీ, చాలా మంది నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది. కాగా, ఉచిత ఆఫర్ కోసం క్యూలో కొందరు ధనికులు కూడా నిల్చుని ఉండడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఉచిత ఆఫర్ వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. కొందరు దీనిని మంచి కార్యక్రమంగా అభివర్ణిస్తూ, రిపబ్లిక్ డే నాడు ఆకలితో ఉన్నవారికి సహాయం చేశారని ప్రశంసించారు. అయితే, మరికొందరు తీవ్రంగా విమర్శించారు. ఉచిత ఆహారం కోసం ప్రజలు ఇలా గంటల తరబడి క్యూలలో నిలబడటాన్ని తప్పుబట్టారు. ఇది 'ఉచితాల సంస్కృతి'ని ప్రోత్సహించడమేనని అభిప్రాయపడ్డారు. శిల్పా శెట్టి మరికొంతమంది భాగస్వాములతో కలిసి ఈ 'అమ్మకాయి' రెస్టారెంట్?ను ఇటీవలే ప్రారంభించారు. ఇది దక్షిణ భారతీయ వంటకాలకు ప్రత్యేకమైన ఆల్-డే డైనింగ్ రెస్టారెంట్. తాజా ప్రచార కార్యక్రమం రెస్టారెంట్?కు విస్తృత ప్రచారం కల్పించినప్పటికీ, అదే సమయంలో ఆన్?లైన్?లో విమర్శలను కూడా మూటగట్టుకుంది.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339